## ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం





# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd


కాలేజీ లెక్చరర్ కేశరాజ్ సరితకు
## కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్





Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 02 సంచిక - 190 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 08 రూ - 03/- మంగళవారం 08 జులై 2025


## భారత్, పాక్‌ను ఒకే త్రాసులో
# తూకం వేయలేం

● ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ



**జమ్ము,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** జమ్ము కశ్మీర్‌లోని పహల్గాంలో పర్యాటకులపై జరిగిన ఉగ్రదాడిని ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ మరోసారి తీవ్రంగా ఖండించారు. ఈ మేరకు పొరుగుదేశం పాకిస్థాన్ పై తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు.బ్రెజిల్‌లో జరిగిన బ్రిక్స్ శిఖరాగ్ర సమావేశంలో ప్రధాని మోదీ పాల్గొని ప్రసంగించారు. పాక్ ఉగ్రవాద మిగతావి 2లో





# ప్రతి ఒక్కరూ
# రెండు మొక్కలు నాటాలి

●వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటాం ●వనమహోత్సవ కార్యక్రమంలో సిఎం రేవంత్ రెడ్డి

**హైదరాబాద్,07(పీసిడబ్ల్యూ న్యూస్):** ప్రతి ఒక్కరూ విధిగా రెండు మొక్కలు నాటాలని, తల్లిలా వాటిని కాపాడడం వల్ల రాష్ట్రం పచ్చదనం సంతరించుకుంటుందని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉండగలుగుతామని చెప్పారు. రాజేంద్రనగర్‌లోని ప్రొఫెసర్ జయశంకర్ తెలంగాణ వ్యవసాయ విశ్వవిద్యాలయం బొటానికల్ గార్డెన్స్‌లో రుద్రాక్ష మొక్కనాటి వనమహోత్సవం కార్యక్రమాన్ని సిఎం రేవంత్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ.. ప్రతి ఒక్కరూ రెండు మొక్కల చొప్పున నాటి వాటిని సంరక్షించాల్సిన బాధ్యత మనపై ఉందన్నారు. ప్రధానంగా తల్లులు మొక్కలు నాటితే తమ పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా చూసుకుంటారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరుమీద మొక్కలు నాటి సంరక్షించాలన్నారు. మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దే కార్యక్రమం చేపట్టామని తెలిపారు. వెనుకబడిన తరగతులకు మహిళలను ఆర్థికంగా ఎదగడమే తమ లక్ష్యమన్నారు. మహిళలు ఆర్థికంగా రాణిస్తేనే వారికి ఇంటితోపాటు రాష్ట్రంలో, దేశంలో ప్రాధాన్యత ఉంటుందని వెల్లడించారు. వారు ఆత్మ గౌరవంతో రాణిస్తే రాష్ట్రం అన్ని రంగాలలో అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. ఈ క్రమంలో రాష్ట్రంలో ప్రతి తల్లి తమ ఇంట్లో రెండు మొక్కలు పెంచాలని సీఎం రేవంత్‌రెడ్డి పిలుపునిచ్చారు. వనం పెంచితేనే మనం క్షేమంగా ఉంటామన్నారు. తల్లులు మొక్కలు నాటితే పిల్లలను చూసుకున్నట్లే జాగ్రత్తగా సంరక్షిస్తారని చెప్పారు. పిల్లలు కూడా తమ తల్లుల పేరు మీదుగా మొక్కలు నాటి రక్షించాలని పేర్కొన్నారు. మహిళా సంఘాలతో బస్సులు కొనుగోలు చేయించి.. మిగతావి 2లో

## ట్రంప్ హెచ్చరిక..

- బ్రిక్స్ దేశాలపై 10శాతం
## అదనపు సుంకం



**వాషింగ్టన్,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** భారత్, చైనా, రష్యా, బ్రెజిల్ ఇతర దేశాలతో కూడిన బ్రిక్స్ వేదికపై అమెరికా అధ్యక్షులు డొనాల్డ్ ట్రంప్ విరుచుకుపడ్డారు. బ్రిక్స్ అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించింది. దీనిని పరిగణనలోకి తీసుకుంటున్నాం, ఇక బ్రిక్స్ అనుకూల దేశాలన్నింటిపైనా 10 శాతం అదనపు సుంకాలు విధిస్తామని మిగతావి 2లో



## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

పేర్లను ప్రకటించిన పిసిసి చీఫ్ మహేశ్ గౌడ్

**హైదరాబాద్,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** సంస్థాగత నిర్మాణాన్ని వెంటనే పూర్తి చేసేందుకు ఉమ్మడి జిల్లాల వారీగా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ మహేష్ కుమార్ గౌడ్ నియమించారు. సోమవారం జిల్లా ఇంఛార్జ్‌లతో జూమ్ మీటింగ్ నిర్వహించారు. ఈ సమావేశంలో ఏఐసీసీ ఇంఛార్జ్ మీనాక్షి నటరాజన్, టీ-పీసీసీ అధ్యక్షులు మహేష్ కుమార్ గౌడ్, 10 ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లు పాల్గొన్నారు. ఈ సందర్భంగా విధి విధానాలను మీనాక్షి వెల్లడించారు. త్వరలో మిగతావి 2లో

## ఢిల్లీ పర్యటనలో
# బిజీగా సిఎం రేవంత్

●కేంద్రమంత్రి మన్సూఖ్‌తో భేటీ

●క్రీడా యూనివర్సిటీ తదితర అంశాలపై చర్చ



**న్యూఢిల్లీ,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** ఢిల్లీ పర్యటనలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బిజీబిజీగా ఉన్నారు. కేంద్ర క్రీడలు, కార్మికశాఖ మంత్రి మన్సుఖ్ మాండవీయతో ముఖ్యమంత్రి భేటీ అయ్యారు. రాష్ట్రానికి సంబంధించిన పలు అభివృద్ధి అంశాలపై చర్చించారు. తెలంగాణలో క్రీడా యూనివర్సిటీ-, ఖేలో ఇండియాపై చర్చించి నట్లు- సమాచారం. తెలంగాణ వేదికగా అనేక క్రీడలు నిర్వహించాలని కేంద్ర క్రీడా శాఖ మం త్రికి వినతి చేశారు. రాష్ట్రంలో క్రీడలకు ఏ విధంగా ప్రాచుర్యం కల్పిస్తున్నామనే విషయాన్ని తెలిపారు. క్రీడలు సంబంధించి అనేక స్టేడియ ంలతో పాటు వివిధ రకాల ఏర్పాట్లు- చేస్తున్న ట్లు- కేంద్రమంత్రి దృష్టికి తీసుకెళ్లారు. గతంలో కూడా పలు అంశాలపై కేంద్రమంత్రికి ముఖ్య మంత్రి పలు వినతి పత్రాలను అందజేశారు. జాతీయ, అంతర్జాతీయ క్రీడల నిర్వహణకు తెలంగాణలో మౌలికంగా వసతులు ఉన్నాయని.. అలాగే మిగతావి 2లో

## కెసిఆర్... తెలంగాణ
# జాగీరా..?

☛ఎందుకీ అహంకారం అంటే బండి ప్రశ్న

☛మీడియాపై దాడి చేస్తే సహించమని హెచ్చరిక



**జగిత్యాల,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ కేసీఆర్ జాగీరా అంటూ కేంద్ర మంత్రి బండి సంజయ్ ప్రశ్నించారు. కేసీఆర్ కొడుకు కెటిఆర్‌కు అహంకారం తగ్గలేదన్నారు. అధికారం పోయినా నిజాలు గుర్తించకుండా ఇంకా అహంకారం ప్రదర్శిస్తే కుదరదని అన్నారు. వాడు వీడు అని తిడితే కేసీఆర్ కుటు ంబం కార్లను కూడా తిరగనివ్వమన్నారు. రాధాకృష్ణ రాసింది ముమ్మాటికీ వాస్తవమని బండి సంజయ్ స్పష్టం చేశారు. ఆంధ్రజ్యోతి సంస్థలపై బీఆర్ఎస్ శ్రేణులు దాడులు చేసే అవకాశం ఉన్నట్లు వచ్చిన వార్తలపై కేంద్ర మంత్రి బండి సంజయ్ స్పందించారు. సోమ వారం మీడియాతో మాట్లాడుతూ.. ఆంధ్రజ్యోతి రాసిన కథనం వాస్తవమని.. అన్నారు. తెలంగాణకు ముందు తెలంగాణ తరువాత కేసీఆర్ కుటుంబ ఆస్తులు ఎంత అని ప్రశ్నించారు. కేసీఆర్ కుటుంబానికి వేలకోట్ల ఆస్తులు ఎక్కడి నుంచి వచ్చాయన్నారు. మిగతావి 2లో

## అబద్దాలతో
# సిఎం కాలక్షేపం

☛ఆరు గ్యారెంటీలను మరచిన ప్రభుత్వం

☛ఇటువంటి సిఎంను గతంలో ఎప్పుడూ చూడలే

☛బిఆర్ఎస్ వర్కింగ్ ప్రసిడెంట్ కెటిఆర్





**హైదరాబాద్,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** సీఎం రేవంత్ రెడ్డి అన్నీ అబద్ధాలే మాట్లాడుతున్నారని బీఆర్ఎస్ కార్యనిర్వాహక అధ్యక్షుడు కేటీఆర్ మరోమారు విమర్శించారు. అధికారంలోకి వచ్చిన వంద రోజుల్లో ఆరు గ్యారంటీలు అమలు చేస్తామని చెప్పారని.. అవి చేయ లేదని చెప్పారు. సోమవారం తెలంగాణ భవన్‌లో ఉమ్మడి మెదక్ జిల్లాలకు చెందిన పలు పార్టీల నేతలు.. బీఆర్ఎస్ పార్టీలో చేరారు. వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన అనంతరం కేటీఆర్ మాట్లాడుతూ.. సీఎం రేవంత్ రెడ్డికి కోతలు సరిపోవని.. కర్రు కాల్చి వాతలు పెట్టాలన్నారు. ఆ విధంగా మీరందరూ ప్రణాళికలు సిద్ధం చేసుకోవాలని సూచించారు.గతంలో

మిగతావి 2లో

## పేదల సంక్షేమం లక్ష్యంగా
# పథకాలు

- పదేళ్లలో పేదలను విస్మరించిన కెసిఆర్
- సొంత ప్రయోజనాలు కాపాడుకున్న నేత
- జుక్కల్ పర్యటనలో మంత్రి కోమటిరెడ్డి



**నిజామాబాద్,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** తెలంగాణ లో అమలు చేస్తున్న పథకాలు దేశానికే ఆదర్శమని మంత్రి కోమటి రెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. మిగతావి 2లో

# భారత్, పాక్‌ను ఒకే త్రాసులో తూకం వేయలేం

(మొదటి పేజీ తరువాయి)

మద్దతుదారని, భారత్ ఉగ్రవాద బాధిత దేశమని ఈ సందర్భంగా పేర్కొన్నారు. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేమన్నారు. 'పాకిస్థాన్ ఉగ్రవాదులకు మద్దతుగా నిలుస్తోంది. భారత్ మాత్రం ఉగ్రవాద బాధితురాలిగా ఉంది. ఈ రెండింటినీ ఒకే త్రాసులో తూకం వేయలేం' అని ప్రధాని పేర్కొన్నారు. ఉగ్రవాదులకు మౌనంగా మద్దతు ఇవ్వడం కూడా ఆమోదయోగ్యం కాదని వ్యాఖ్యానించారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్రదాడిని ఖండించడంలో భారతదేశానికి మద్దతుగా నిలిచిన దేశాలకు ప్రధాని కృతజ్ఞతలు తెలిపారు. **పహల్గాం ఉగ్ర దాడిని ఖండించిన బ్రిక్స్..** బ్రెజిల్‌లోని రియో డీ జెనీరలో బ్రిక్స్ శిఖరాగ్ర సదస్సు జరుగుతోంది. ఈ సదస్సుకు ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హాజరయ్యారు. ఈ సందర్భంగా పహల్గాం ఉగ్ర దాడిని బ్రిక్స్ దేశాలు తీవ్రంగా ఖండించాయి. ఉగ్రదాడులు ఎక్కడ జరిగినా ముక్త కంఠంతో ఖండిస్తున్నామని, టెర్రరిజం ఏ రూపంలో ఉన్న వ్యతిరేకిస్తున్నామని స్పష్టం చేశాయి. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థలపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశాయి. ఈ మేరకు 'రియో డీ జెనీరో డిక్లరేషన్'ను సభ్యదేశాలు విడుదల చేశాయి.'ఏప్రిల్ 22న జమ్మూకశ్మీర్‌లోని పహల్గాంలో జరిగిన ఉగ్రదాడిని తీవ్రంగా ఖండిస్తున్నారు. ఉగ్రవాదం ఏ రూపంలో ఉన్నా వ్యతిరేకిస్తున్నాం. క్రాస్ బార్డర్ టెర్రరిజంతోపాటు ఉగ్రమూకలకు నిధులు అందిస్తూ, ఆశ్రయం కల్పించడాన్ని ఖండిస్తున్నారు. ఉగ్రవాదంపై పోరాటంలో కలిసికట్టుగా ముందుకు వెళ్తాం. ఐక్యరాజ్య సమితి గుర్తించిన ఉగ్రవాదులు, ఉగ్ర సంస్థల పట్ల కఠినంగా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నాం' అని అందులో పేర్కొన్నాయి. అయితే ఈ తీర్మానంలో ఎక్కడా పాకిస్థాన్ పేరు ప్రస్థావించలేదు.

# ట్రంప్ హెచ్చరిక..

(మొదటి పేజీ తరువాయి)

ట్రంప్ హెచ్చరించారు. అమెరికా వ్యతిరేకతను ప్రదర్శించే ఏ దేశంతో కలిసి తిరిగే ఏ దేశం అయినా అమెరికా వ్యతిరేక దేశంగానే భావించి తాము తగు కఠిన చర్యలు తీసుకుంటామని ట్రంప్ హెచ్చరించారు. తమ ట్రూత్ సోషల్ మీడియా ద్వారా ట్రంప్ స్పందించారు.బ్రిక్స్ సంయుక్త తీర్మానం వెలువడిన తక్షణమే ట్రంప్ తీవ్రస్థాయి స్పందన వెలుగులోకి వచ్చింది. బ్రిక్స్‌లో భారతదేశం కూడా ఉండటం, బ్రెజిల్‌లో జరిగిన సదస్సులో ప్రధాని మోడీ ఆలోచనలకు అనుగుణంగానే సంయుక్త తీర్మానం వెలువడటం, అమెరికా సుంకాల జోరును ఇందులో తప్పుపట్టడం జరిగింది. ఈ దశలో అదనపు పది శాతం టారీఫ్‌ల జాబితాలో భారతదేశం కూడా ఉంటుందా? త్వరలో కుదిరే భారత్ అమెరికా వాణిజ్య ఒప్పందం భవిత ఏమిటనేది ఇప్పుడు కీలకం అయింది.

## ఉమ్మడి జిల్లాలకు పార్టీ ఇన్‌చార్జీల నియామకం

(మొదటి పేజీ తరువాయి)

గ్రామస్థాయి నుంచి జిల్లా స్థాయి వరకు కమిటీల నిర్మాణం ఉంటుందని చెప్పారు. వెంటనే రంగంలోకి దిగాలని ఏఐసీసీ ఇంఛార్జ్ ఆదేశాలు జారీ చేశారు. ఇప్పటికే పార్లమెంట్ నియోజకవర్గాల వారీగా ఉపాధ్యక్షులు, ప్రధాన కార్యదర్శులను టీ-పీసీసీ చీఫ్ నియమించిన విషయం తెలిసిందే. ఇప్పుడు తాజాగా ఉమ్మడి జిల్లా ఇంఛార్జ్‌లను టీ-పీసీసీ చీఫ్ ప్రకటించారు. ఉమ్మడి జిల్లాల ఇంఛార్జ్‌లుగా వంశీచంద్ రెడ్డి - ఖమ్మం, సంపత్ కుమార్ - నల్లగొండ, అడ్లూరి లక్ష్మణ్ - వరంగల్,పొన్నం ప్రభాకర్ - మెదక్, జగ్గారెడ్డి - హైదరాబాద్, కుసుమ కుమార్ - మహబూబ్‌నగర్, అనీల్ యాదవ్ - ఆదిలాబాద్, అద్దంకి దయాకర్ - కరీంనగర్, అజ్మతుల్లా హుస్సేన్ - నిజామాబాద్‌కు నియమితులయ్యారు.

# నాకు కేటాయించిన శాఖలన్నీ ఆగమైనవే

- గత పదేళ్లలో అవినీతితో దోచుకున్నారు
- మంత్రి వాకిటి శ్రీహరి అసక్తికర వ్యాఖ్యలు

**కరీంనగర్,జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** తనకు కేటాయించిన శాఖలపై మంత్రి వాకిటి శ్రీహరి ఆశ్చర్యర వ్యాఖ్యలు చేశారు. గత పదేళ్ల బిఆర్‌ఎస్ పాలనలో ఆగమైన శాఖలను తనకు ఇచ్చారని అన్నారు. ఐదు శాఖలూ ఆగమాగంగానే ఉన్నాయన్నారు. సోమవారం మీడియాతో ఆయన మాట్లాడుతూ.. 'ఇది అదృష్టమో.. దురదృష్టమో తెలియదు. పశు సంవర్ధక శాఖ గందరగోళంగా ఉంది. యువజన సర్వీసులు ఇస్తే నేనేం చేసుకోవాలి? గొర్రెలు, బర్రెలు ఇస్తే ఏం చేసుకోవాలి?అని అన్నారు. ఈ శాఖల్లో ఎంతగా అవినీతి జరిగిందో ప్రజలకు తెలియంది కాదు. ఇప్పుడీ శాఖలను సంస్కరించాలా లేక..అభివృద్ధి చేయాలా అన్నది కూడా సమస్యగానే ఉందన్నారు. అయితే ఇవి సంస్కరించుకుంటూనే ముందుకు వెళ్లాల్సిఉందన్నారు. ఆయన ఈ వ్యాఖ్యలుచేస్తున్నప్పుడు మంత్రి పొన్నం కూడా వేదికపైనే ఉన్నారు. అంతకు ముందు కరీంనగర్‌లో క్రీడా పాఠశాలలో ఏర్పాటు- చేసిన సభలో మంత్రి వాకిటి శ్రీహరి మాట్లాడుతూ.. క్రీడా పాఠశాలల అంతర్గత పోటీలు నిర్వహిస్తామని వెల్లడించారు. కరీంనగర్ అంబేద్కర్ స్టేడియంలో సింథటిక్ ట్రాక్ ఏర్పాటు చేస్తామన్నారు. కబడ్డీ, హ్యాండ్ బాల్ కోర్టుల ఏర్పాటు-కు చర్యలు తీసుకుంటామని చెప్పారు. హకీంపేట్, కరీంనగర్, ఆదిలాబాద్‌లో క్రీడా పాఠశాలలు ఏర్పాటు-చేస్తామన్నారు. కరీంనగర్ క్రీడా పాఠశాలను ఇంటర్ వరకు అప్‌గ్రేడ్ చేస్తామని చెప్పారు. మంత్రి పొన్నంలు పాల్గొన్నారు.

# ప్రతి ఒక్కరూ రెండు మొక్కలు నాటాలి

(మొదటి పేజీ తరువాయి)

ఆర్టీసీలో అద్దెకు తీసుకున్నాం. స్వయం సహాయక సంఘాల్లో కోటి మందిని చేర్చాలని లక్ష్యం పెట్టుకున్నాం. ఒకప్పుడు సోలార్ పవర్ ప్రాజెక్టులు అంబానీ, అదానీ వంటి వారే ఏర్పాటు చేసేవారు. రాష్ట్రంలో మహిళలు ఈ ప్రాజెక్టులు ఏర్పాటు చేసే అవకాశం కల్పిస్తున్నాం. భారత రాష్ట్ర సమితి ప్రభుత్వం మహిళలను చిన్నచూపు చూసింది. ఐదేళ్ల పాటు రాష్ట్ర మంత్రివర్గంలో ఒక్క మహిళకు కూడా చోటు- ఇవ్వలేదు. రాజీవ్‌గాంధీ తెచ్చిన మహిళా రిజర్వేషన్ల బిల్లు వల్లే మహిళలు అవకాశాలు అందిపుచ్చు కుంటున్నారని అన్నారు. భవిష్యత్తులో వారికి ఎమ్మెల్యే టికెట్లు ఇచ్చి గెలిపించే బాధ్యత కూడా తీసుకుంటామని రేవంత్‌రెడ్డి తెలిపారు. జీవ వైవిధ్యాన్ని కాపాడాల్సిన బాధ్యత అందరిపై ఉందని మంత్రి కొండా సురేఖ అన్నారు. మొక్కలు నాటి వాటిని రక్షిస్తేనే మానవాళికి మనుగడ ఉంటుందని చెప్పారు. దీంతో తర్వాత తరాలకు కూడా ఉపయోగం ఉంటు-ందని తెలిపారు. వన మహోత్సవాన్ని ఒక ఉద్యమంలా ముందుకు తీసుకెళ్లాలని కోరారు. కార్యక్రమంలో మంత్రి కొండ సురేఖ, స్థానిక ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్, నాగర్ కర్నూల్‌ఎంపీ మల్లు రవి తదితరులు పాల్గొని మొక్కలు నాటారు. యూనివర్సిటీలోని అధికారులు స్థానిక ప్రజాప్రతినిధులు విద్యార్థులు పెద్ద ఎత్తున పాల్గొని ఇతర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున మహిళలను తరలించారు.

# కెసిఆర్... తెలంగాణ జాగీరా..?

(మొదటి పేజీ తరువాయి)

కేసీఆర్ కుటుంబం తెలంగాణ ఉద్యమంలో ఎన్ని లాఠీ దెబ్బలు తిన్నదంటూ కేంద్రమంత్రి ప్రశ్నల వర్షం కురిపించారు. నా కుమారుడు కాస్ట్లీ బట్టలు వేసుకుంటే కేటీ-ఆర్ ఓర్వలేక పోయారు. నా కుమారుడు స్థాయి కంటే కేటీఆర్‌ది తక్కువ స్థాయి. కేసీఆర్ ఉద్యమం చేయకపోయినా ఆంధ్రజ్యోతి రాసింది. కేసీఆర్ తాగి ఫామ్‌హౌస్‌లో పడుకుంటే ఉద్యమాన్ని మీడియా నడిపింది. అప్పుడు ఆంధ్రజ్యోతి మంచిది అయింది. ఇప్పుడు చెడ్డది అయిందా. తెలంగాణ రావాలని కేసీఆర్‌కు మద్దతు తెలిపిన ఏబీఏన్ మీద దాడి చేసి చూడు నీ బీఆర్ఎస్ భవన్‌ను ఏం చేస్తామో తెలుస్తుంది' అంటూ మాస్ వార్నింగ్ ఇచ్చారు. దాడి చేస్తే ఊరుకోమని హెచ్చరించారు. బీఆర్ఎస్‌కు ఛానల్ ఉందని.. ఆ ఛానల్‌కు చుక్కలు చూపిస్తామంటూ వార్నింగ్ ఇచ్చారు. కాంగ్రెస్ ప్రభుత్వం చేతగాని స్థాయిలో ఉందని కేంద్రమంత్రి బండి విరుచుకుపడ్డారు. కాంగ్రెస్‌కు కేసీఆర్ కుటుంబం మీద ఎందుకు అంత ప్రేమ ఉందని నిలదీశారు. కేసీఆర్ కుటుంబాన్ని ఎందుకు అరెస్టు చేయడం లేదని కేంద్రమంత్రి బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు. మరోవైపు ఈ వ్యవహారంపై బీజేపీ నూతన అధ్యక్షులు రామచందర్ రావు కూడా స్పందించారు. బీఆర్ఎస్ నేతలు బరితెగించి వ్యవహరిస్తున్నారని మండిపడ్డారు. మీడియా సంస్థలపై దాడి చేశారో ఖబడ్దార్.. టీ- న్యూస్ అంతు చూస్తామంటూ హెచ్చరించారు.

# అబద్ధాలతో సిఎం కాలక్షేపం

(మొదటి పేజీ తరువాయి)

చాలా మంది ముఖ్యమంత్రులను చూశామని.. కానీ ఇలాంటి ముఖ్యమంత్రిని తాను చూడలేదంటూ రేవంత్ రెడ్డిని ఉద్దేశించి వ్యాఖ్యానించారు. రేవంత్ రెడ్డిది నోరా లేకుంటే మోరీనా అంటూ ఘాటు వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల ముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్ రెడ్డి ప్రజలకు ఇచ్చిన హామీలను ఈ సందర్భంగా ఆయన ప్రస్తావించారు. రుణ మాఫీ లేదు.. రైతు బంధు లేదంటూ రేవంత్ రెడ్డిపై మండిపడ్డారు. సీఎం రేవంత్ రెడ్డికి పాలన చేతకావడం లేదని ఎద్దేవా చేశారు. వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో 100 సీట్లు-గెలుస్తామని సీఎం రేవంత్ రెడ్డి అంటు-న్నారని.. అందుకే వందనా నీ బొందనా అని తాను స్పందించానని కేటీ-ఆర్ చెప్పారు. ఇది కోతల ప్రభుత్వమంటూ రేవంత్ రెడ్డి ప్రభుత్వాన్ని అభివర్ణించారు. తెలంగాణ సీఎంగా రేవంత్ రెడ్డి ఆ కుర్చీలో కూర్చున్నారంటేనే.. అందుకు కేసీఆరే కారణమన్నారు. కేసీఆర్, బీఆర్ఎస్ లేకపోతే.. గులాబీ జెండా ఎగరకుంటే.. తెలంగాణ వస్తుండేనా అని కేటీ-ఆర్ ప్రశ్నించారు. ఆ విషయం రేవంత్ రెడ్డికి తెలియదా అంటూ సందేహం వ్యక్తం చేశారు. పదేళ్ల పాటు-తాము సైతం అధికారంలో ఉన్నామన్నారు. కానీ తాము ఈ విధంగా ఎగిరెగిరి పడలేదన్నారు. రేవంత్ రెడ్డి పాలనలో ఆరాచకాలను ఈ సందర్భంగా కేటీఆర్ వివరించారు. ఇదేనా ఇందిరమ్మ రాజ్యం అంటూ సీఎం రేవంత్ రెడ్డిని కేటీ-ఆర్ సూటిగా ప్రశ్నించారు. సిద్దిపేట అంటే పందులు గుర్తుకు వచ్చేవి.. మెదక్ అంటే గాడిదలు గుర్తుకు వస్తాయని హరీష్ రావు చెప్పారు.. సిద్దిపేటలో పందులు మాయం అయ్యాయి కానీ మెదక్‌లో మాత్రం ఇంకా కొన్ని గాడిదలు ఉన్నాయి.. వాటి సంగతిని బీఆర్ఎస్ కార్యకర్తలు చూసుకుంటారు.. రేవంత్ రెడ్డికి కర్రు కాల్చి వాత పెట్టాల్సిన సమయం వచ్చింది. రేవంత్ రెడ్డి లాంటి లేకి ముఖ్యమంత్రిని ఇప్పటివరకు చూడలేదు.. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని గ్రామాల్లో తిడుతున్న తిట్లు- ఇప్పటిదాకా చరిత్రలో ఏ ముఖ్యమంత్రిని తిట్టలేదు. సిగ్గు శరం ఉన్నోడు అయితే ఈపాటికి బకెట్ నీళ్లలో మునిగి ఆత్మహత్య చేసుకునేవాడు. రేవంత్ రెడ్డికి సిగ్గు,శరం, మానం, ఇజ్జత్ లేదు కాబట్టే పట్టించుకోవడం లేదు.. రెండు లక్షల వరకు రుణాలను మాఫీ చేస్తానని ఎన్నికల ప్రచారంలో చెప్పి అధికారంలోకి రాగానే రేవంత్ రెడ్డి ప్లేటు-ఫిరాయించాడు. రూ. 50 వేల కోట్ల రూపాయల రుణమాఫీని రూ. 12 వేల కోట్లకు మాత్రమే పరిమితం చేసిండు. కానీ మొత్తం రుణమాఫీ చేశానని గప్పాల్ కొట్టు-కుంటు-న్నాడు.. కెసిఆర్ బిచ్చమేసినట్టు- ఒక్క పంటకే ఎకరాకు పదివేలు ఇస్తున్నాడని.. నేను అధికారంలోకి వస్తే రెండు పంటలకు ఎకరాకి 15000 రైతు భరోసా ఇస్తానని చెప్పి అన్నదాతలను రేవంత్ నిలువునా మోసం చేశాడు.. అత్తకు నెలకు 4000, కోడలకు నెలకు 2500 ఇస్తానని మాటతప్పిండు.. ఇచ్చిన హామీలను అమలు చేయకుండా ఇప్పుడు 100 సీట్లు- గెలుస్తామని చెప్పుకుంటున్నాడు.. అందుకే వంద కాదు వాని బొంద అన్నా.. ఢిల్లీకి పోతే దొంగల్లాగా చూస్తున్నారు, చెప్పులు ఎత్తుకుపోయే దొంగల్లాగా చూస్తున్నారని ఎవరైనా ముఖ్యమంత్రి చెప్పుకుంటాడా?.. ఎన్టీఆర్ ,చంద్రబాబు, రాజశేఖర్ రెడ్డి ,రోశయ్య, కేసీఆర్ లాంటి ముఖ్యమంత్రులను చూసిన ప్రజలు రేవంత్ రెడ్డిని చూసి ఛీ అనుకుంటున్నారు.. రేవంత్ రెడ్డి నోరు విప్పితే డ్రైనేజీ కంపు, గబ్బు మాటలు, గబ్బు వ్యవహారాలు.. తెలంగాణ తెచ్చిన కేసీఆర్ గురించి ఇష్టం వచ్చినట్టు- మాట్లాడడం న్యాయమా?.. తెలంగాణ సీఎం కుర్చీలో కూర్చునే భాగ్యం రేవంత్ రెడ్డికి రావడానికి కారణం కేసీఆర్ కాదా?అన్నారు. కెసిఆర్, బీఆర్ఎస్ లేకపోతే గులాబీ జెండా ఎగరకపోతే ఇవాళ తెలంగాణ వచ్చేదా?.. హరీష్ రావు దగ్గర రేవంత్ రెడ్డి శిష్యరికం చేసిండు. హరీష్ రావు మంత్రి అయినప్పుడు ఇదే తెలంగాణ భవన్ ముందు రేవంత్ డ్యాన్సులు కూడా చేశాడు. మేము అధికారంలో ఉన్న పదేళ్లు రేవంత్ రెడ్డి లాగా లేకి పనులు చేయలేదు. ప్రతిపక్షాల మీద అడ్డమైన కేసులు పెట్టలేదు. ప్రతిపక్ష పార్టీ కార్యకర్తలను పోలీసులతో కొట్టియ్యలేదు.. నర్సింగ్ అనే బీఆర్ఎస్ కార్యకర్త ప్రభుత్వానికి వ్యతిరేకంగా సోషల్ మీడియాలో ఒక పోస్ట్ పెడితే పోలీసులు అక్రమంగా తీసుకెళ్లి తీవ్రంగా హింసించారు. ఇందిరమ్మ రాజ్యమంటే ఇదేనా ?కేసులు పెట్టు-దు, రోకలిబండ ఎక్కించుదు, ఇష్టం వచ్చినట్టు- కొట్టు-దు, భావ ప్రకటన స్వేచ్ఛ లేకుండా ముఖ్యమంత్రిని పొగడమే పనిగా పెట్టు-కోవాలా? ఇదేనా ఇందిరమ్మ రాజ్యం?.. ఇచ్చిన హామీలను అమలు చేసినప్పుడు ముఖ్యమంత్రిని కచ్చితంగా ప్రజలే పొగుడుతారు.. తెలంగాణ మీద కక్ష చూపించకుండా, ప్రతిరోజు తెలంగాణ జాతిని అవమానించకుండా, కేసీఆర్ గారి కంటే తెలంగాణకు ఎక్కువ మంచి చేస్తే తప్పకుండా రేవంత్ రెడ్డి గురించి నాలుగు మంచి మాటలు ప్రజలు చెబుతారు.. లేకుంటే బరాబర్ రేవంత్ రెడ్డిని నిలదీస్తారు. తెలంగాణ రక్తంలోనే తిరుగుబాటు- స్వభావం ఉంటు-ంది. మూడున్నర సంవత్సరాలు ఇంకా అధికారంలో ఉండే పార్టీని ఛీ కొట్టి ప్రతిపక్ష పార్టీలోకి రావడం అంటే మామూలు విషయం కాదు.పూర్వ మెదక్ జిల్లా నుంచి పెద్ద ఎత్తున బీఆర్ఎస్ పార్టీలో చేరుతున్న అందరికి హృదయపూర్వక స్వాగతం.. పూర్వ మెదక్ జిల్లాలోని 10 నియోజకవర్గాలు, అన్ని పార్లమెంట్ స్థానాలు, మూడు జిల్లా పరిషత్ లను బీఆర్ఎస్ కచ్చితంగా గెలుస్తుందన్న విశ్వాసం నాకు ఉంది.. బీఆర్ఎస్ కార్యకర్తలకు నేను, హరీష్ రావు గారు అండగా ఉంటాం.. హరీష్ రావు గారి నాయకత్వంలో తిరిగి జిల్లాలో బీఆర్ఎస్ జెండా సగర్వంగా ఎగురుతుంది. మళ్లీ కెసిఆర్ గారు ముఖ్యమంత్రిగా పగ్గాలు చేపట్టే వరకు మనమందరం కష్టపడదామని' కేటీ-ఆర్ తెలిపారు.

# పేదల సంక్షేమం లక్ష్యంగా పథకాలు

(మొదటి పేజీ తరువాయి)

ఈ పథకాలు పేదలకు చేరడంతో వారి జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. గతంలో లాగా కాకుండా పేదలకు నేరుగా పథకాలు అందుతున్నాయని అన్నారు. నిజామాబాద్ జిల్లా కామారెడ్డి జుక్కల్ నియోజక వర్గంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి పర్యటించారు. ఈ సందర్భంగా మాట్లాడిన ఆయన..పక్కనే కేసీఆర్ ఫార్మ్ హౌస్ ఉన్నా ఈ ప్రాంతం అభివృద్ధి జరగలేదని విమర్శించారు. డబుల్ బెడ్ రూంలు..దళితుణ్ణి సీఎం చేస్తానని నమ్మించి కేసీఆర్ పదేళ్లు మోసం చేశారని ఫైర్ అయ్యారు. సొంత కుటుంబం బాగు చూసుకున్న కెసిఆర్,ప్రజల బాగోగులను విస్మరించారని అన్నారు. ఉద్యోగాలు ఇస్తానన్న కేసీఆర్ గత పదేళ్లు.. తన కుటుంబ సభ్యులకు మాత్రమే కొలువులు ఇచ్చుకున్నారని అన్నారు. రేవంత్ నేతృత్వంలో కాంగ్రెస్ పార్టీ సంవత్సరంలోపే 60 వేల ఉద్యోగాలు ఇచ్చింది. రానున్న రెండేళ్లలో 2 లక్షల ఇందిరమ్మ ఇళ్ల నిర్మిస్తాం. తెలంగాణ స్కింలు దేశానికి ఆదర్శం. హరీష్ రావువి తప్పుడు ప్రచారాలు. ఇది పేదల ప్రభుత్వం అన్నారు. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గాన్ని అభివృద్ధి చేస్తాం. జుక్కల్ నియోజక వర్గంలో రూ.165 కోట్లతో పూర్తి స్థాయి రోడ్లు నిర్మిస్తాం. వెనుకబడ్డ జుక్కల్ నియోజక వర్గం అభివృద్ధి అయితేనే నిజమైన అభివృద్ధి జరిగినట్లు అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి భాగోలేకపోయినా అభివృద్ధి పనులు చేస్తున్నాం. విద్యా, వైద్యంపై దృష్టిపెట్టాం. కాంగ్రెస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమం కోసం పని చేస్తుంది. సీఎం రేవంత్, మంత్రి ఉత్తమ్ సహకారంతో లెండి, నాగమడుగు ప్రాజెక్టుల పనులు పూర్తి చేస్తాం. 9 రోజుల్లో 9 వేల కోట్ల రైతు భరోసా ఇచ్చాం. నియోజక వర్గంలో వారం రోజుల్లో రూ. 20 కోట్ల వ్యయంతో 6 సబ్ స్టేషన్లు మంజూరు చేస్తామని కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి చెప్పారు. బిఆర్ఎస్ నేతలు విమర్శలుమానాలని లేకుంటే ప్రజలు బుద్ధి చెప్పడం ఖాయమని అన్నారు. అదేపనిగా విమర్శలు చేస్తే వారి అరాచకాలు ప్రజలు మరచిపోరని అన్నారు. అందుకే వారు ఎంత తక్కువగా మాట్లాడితే అంత మంచిదన్నారు. వివిధ స్కామ్‌లు చేసి ప్రజలను, తెలంగాణను దగా చేశారని అన్నారు.

# ఢిల్లీ పర్యటనలో బిజీగా సిఎం రేవంత్

(మొదటి పేజీ తరువాయి)



2002- 2003లో జరిగి ఏషియన్ గేమ్స్‌కు సంబంధించి ఆనాడు ఏ విధంగా హైదరాబాద్ వేదికగా మారిందనే విషయాన్ని కేంద్రమంత్రికి తెలియజేశారు. క్రీడా పరంగా రాష్ట్రాన్ని ఏ విధంగా ముందుకు తీసుకెళ్తున్నామనే విషయాన్ని కేంద్రమంత్రి మన్సుఖ్ మాండవీయకు సీఎం వివరించినట్లు- తెలుస్తోంది. ఢిల్లీలోని తెలంగాణ భవన్ ప్రభుత్వ ప్రత్యేక ప్రతినిధి జితేందర్ రెడ్డి, ఎంపీలు మల్లు రవి, చామల కిరణ్ కుమార్ రెడ్డి పలువురు అధికా రులు పాల్గొన్నారు. ఈ సమావేశం అనంతరం మరికొంత మంది కేంద్ర మంత్రులతో కూడా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమావేశం అవనున్నట్లు- తెలుస్తోంది. రాష్ట్రానికి సంబంధించిన పలు అంశాలపై చర్చించనున్నట్లు- సమాచారం.

# ఆస్పత్రుల ఆధునీకరణకు నిర్ణయం

- అధికారులతో సమీక్షలో మంత్రి దామోదర



**హైదరాబాద్, జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):**తెలంగాణ ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడంపై మరింత దృష్టి సారించింది. ముఖ్యంగా కొత్తగా నిర్మితమవుతున్న టిమ్స్ హాస్పిటల్స్‌తో పాటు- వరంగల్ సూపర్ స్పెషాలిటీ- హాస్పిటల్‌కి అత్యాధునిక వైద్య పరికరాలు, డయాగ్నస్టిక్ ఎక్విప్‌మెంట్, ఫర్నీచర్ కొనుగోలుకు సంబంధించి ఆరోగ్య శాఖ మంత్రి దామోదర రాజనరసింహ కీలక ఆదేశాలు జారీ చేశారు. సోమవారం సచివాలయంలో వైద్యశాఖ ఉన్నతాధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి, భవిష్యత్ అవసరాలను దృష్టిలో పెట్టు-కొని కొత్త -టె-క్నాలజీతో కూడిన ఎక్విప్‌మెంట్ కొనుగోలు చేయాలని సూచించారు. పేషెంట్లు- అధిక సంఖ్యలో వచ్చే నేపథ్యంలో, వారి అవసరాలకు తగ్గట్లు-గా ఫర్నీచర్, మెడికల్ పరికరాలు సమృద్ధిగా ఉండేలా చర్యలు తీసుకోవాలని పేర్కొన్నారు. ప్రస్తుతం సీజనల్ వ్యాధులు ఎక్కువగా వ్యాపిస్తున్న తరుణంలో, పేషెంట్ల సంఖ్య పెరిగే అవకాశం ఉన్నందున, మెడిసిన్ నిల్వలు ముందుగానే సిద్ధంగా ఉంచాలని మంత్రి అధికారులకు స్పష్టంగా చెప్పారు. కనీసం మూడు నెలలకు సరిపడా మందులు సెంట్రల్ మెడిసినల్ స్టోర్లలో నిల్వ ఉండేలా చూడాలని టీ-జీఎంఎస్‌ఐడీసీ అధికారులకు సూచించారు.ప్రతి పీహెచ్‌సీలో పేషెంట్ల నుంచి శాంపిల్స్ సేకరించి, 24 గంటల్లోగా రిపోర్టులు అందించే విధంగా -టె-స్టింగ్ వ్యవస్థను బలో పేతం చేయాలని మంత్రి ఆదేశించారు. ఒక్కో పరీక్ష కోసం పేషెంట్లు- బయటికి వెళ్లాల్సిన పరిస్థితి ఉండకూడదన్నారు. డయాగ్నస్టిక్స్ హబ్‌లలో అన్నిరకాల -టె-స్టులు, స్కాన్ల సౌకర్యం అందుబాటులో ఉండాలని మంత్రి స్పష్టం చేశారు. ప్రతి మెడికల్ కాలేజీలో సీటీ- స్కాన్ యంత్రాలు ఇప్పటికే అందు బాటు-లోకి తీసుకురాగలిగామని, ఇప్పుడు ఎంఆర్‌ఐ యంత్రాల ఏర్పాటు- కోసం ప్రభుత్వం నిధులు కేటాయించిందని మంత్రి గుర్తు చేశారు. వీటి కొనుగోలు, ఇన్‌స్టాలేషన్ పక్రియను వేగవంతంగా పూర్తి చేయాలని స్పష్టం చేశారు. ఇప్పటికే ప్రతి జిల్లాలో మెడిసినల్ స్టోర్లను ఏర్పాటు- చేశామని, వాటికి శాశ్వత భవనాల నిర్మాణం కోసం నిధులు కేటాయించామని మంత్రి వెల్లడించారు. నిర్మాణ పనులను త్వరగా పూర్తి చేసి ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందేలా చర్యలు తీసుకోవాలని సూచించారు.

# జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ పోరాటాలు కొనసాగిస్తుంది



**కురవి జూలై 07(పి.సి.డబ్ల్యూ న్యూస్):** మానుకోట జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం సిపిఐ నిరంతరం పోరాటాలు కొనసాగిస్తుందని సిపిఐ జిల్లా కార్యదర్శి బి విజయసారథి అన్నారుకురవి మండల కేంద్రం నియోజకవర్గ కార్యాలయంలో జరిగిన విలేకరుల సమావేశంలో మూడవ మహాసభల తీర్మానాలను నూతన కమిటీని బి విజయ సారథి ప్రకటించారు బయ్యారంలో ఉక్కు పరిశ్రమ కొరివిని పర్యాటక ప్రాంతంగా ప్రకటించాలి రాంపురం హై లెవెల్ బ్రిడ్జి నిర్మించాలి తొర్రూర్ లో ఏ టి ఓ కేంద్రాన్ని, సీతారామ ప్రాజెక్టు ద్వారా బయ్యారం డోర్నకల్ నియోజకవర్గానికి సాగు నీరు అందించడం, నూతన మండలాలలో మౌలిక వసతులు ఏర్పాటు చేయడం, డోర్నకల్ డ్రైఫ్రోట్ ఏర్పాటు, రెవెన్యూ డివిజన్ గా ప్రకటించాలని మహాసభ ఏకగ్రీవంగా తీర్మానించింది **నూతన సమితి ఎన్నిక** జిల్లా కార్యదర్శిగా బి విజయ సారథి సారథి, సహాయ కార్యదర్శులుగా నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారథిరెడ్డి తో పాటు కార్యవర్గ సభ్యులుగా కట్టెబోయిన శ్రీనివాస్ ,పెరుగు కుమార్, చింతకుంట్ల వెంకన్న, మామిండ్ల సాంబ లక్ష్మి, పాండురంగాచారి రేషన్ పల్లి నవీన్ ,వరిపెల్లి వెంకన్న, నెల్లూరి నాగేశ్వరరావు లను,మరో 24 మంది కౌన్సిల్ సభ్యులను మహాసభలో ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు ఈ సమావేశంలో నల్లు సుధాకర్ రెడ్డి బి అజయ్ సారథి రెడ్డి, నెల్లూరి నాగేశ్వరరావు కరణం రాజన్న బుర్ర సమ్మయ్య మారగాని బాలకృష్ణ తురక రమేష్ బుడమ వెంకన్న కన్నే వెంకన్న నాగరాజు పాల్గొన్నారు.

# ఎంఆర్పిఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు





**నర్సంపేట జులై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** సామాజిక ఉద్యమాల పితామహుడు ఎస్సీ వర్గీకరణ విజయసారథి, అన్నన వర్గాల ఆత్మగౌరవ ప్రతీక మహాజన నేత పద్మశ్రీ మందకృష్ణ మాదిగ 60వ పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ వేడుకలు ఎంఆర్పి ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు చింతం సిద్దు మాదిగ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించడం జరిగింది. ఎం ఆర్పిఎస్ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు వరంగల్ జిల్లా కో ఇన్చార్జి సందే కార్తీక్ మాదిగఎఆర్పిఎస్ జెండా ఆవిష్కరణ మందకృష్ణ మాదిగ జన్మదిన వేడుకలను.ఎంఆర్పిఎస్ గ్రామ అధ్యక్షులు చిలుక నరేందర్ మాదిగ ఎంఆర్పిఎస్ 31 ఆవిర్భవ దినోత్సవాన్ని పురస్కరించుకొని జెండా ఆవిష్కరించి మరియు మందకృష్ణ మాదిగ బర్త్ డే కేక్ కట్ చేసి మందకృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది. ఈ కార్యక్రమంలోగ్రామ పెద్దలు అందరూ కలిసి మందకృష్ణ మాదిగ కి జన్మదిన శుభాకాంక్షలు తెలపడం జరిగింది.ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు చింతం యాకయ్య మరో గ్రామ పెద్దలు బోడ సారంగం గ్రామ ఉపాధ్యక్షులు లెక్కపెల్లి రమేష్ చింతం మధు సాంబయ్య భాస్కర్ అనిల్ సంతోష్ సాయిల్ గణేష్ భార్గవ్ శంకర్ దినేష్ కుమార్ పాల్గొన్నారు.

# కాలేజీ లెక్చరర్ కేశరాజ్ సరితకు కాకతీయ యూనివర్సిటీ డాక్టరేట్







**పరకాల, జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మండలంలోని మలకపేటకు చెందిన జూనియర్ కాలేజీ లెక్చరర్ కేశరాజ్ సరితకు కాకతీయ యూనివర్సిటీ డాక్టర్ రేట్ ప్రకటించింది. సోమవారం తెలంగాణ రాష్ట్ర గవర్నర్ విష్ణు దేవ వర్మ చేతుల మీదుగా డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. తెలంగాణ మైనార్టీ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీ వర్ధన్నపేటలో జూనియర్ కాలేజీ లెక్చరర్ గా విధులు నిర్వహిస్తున్న ఈమె పబ్లిక్ అడ్మినిస్ట్రేషన్ విభాగంలో" మైక్రో ఫైనాన్స్ అండ్ ఎంపవర్మెంట్ రూరల్ ఉమెన్ ఏ కే స్టడీ ఇన్ వరంగల్" అంశంపై పరిశోధనాత్మక గ్రంథం సమర్పించినట్లు కేయూ పరీక్షల నియంత్రణాధికారి ఆచార్య మల్ల రెడ్డి తెలియజేయడం జరిగింది. సరిత ఆచార్య టి. యాదగిరిరావు పర్యవేక్షణలో తన పరిశోధన పూర్తి చేశానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా సరిత మాట్లాడుతూ.. పరిశోధన సమయంలో ఎన్నో అవరోధాలను అధిగమించి ఇట్టి గ్రంధాన్ని రాసి సమర్పించినట్లు, ఈ సమయంలో సహకరించిన ప్రజలకు, గురువులకు, కుటుంబ సభ్యులకు, తన జీవిత భాగస్వామి దొమ్మటి రాజేందర్ కి అందరికీ కృతజ్ఞతలు తెలిపారు. ఇట్టి విషయంపై స్వేరోస్ ఇంటర్నేషనల్ ఉమ్మడి వరంగల్ జిల్లా నాయకులు పోతుగంటి అర్జున్ స్వేరో మాట్లాడుతూ.. సరిత చిన్నప్పటినుండి చాలా కష్టపడి పేదరికం నుంచి వచ్చి ఎంతోమంది విద్యార్థులను మార్గదర్శకంగా ఉంటూ ఉత్తమ ఫలితాలను సాధించడంలో రెసిడెన్షియల్ జూనియర్ కాలేజీలో సరిత పాత్ర గణనీయమైనది. ఆమె వృత్తి నైపుణ్యాన్ని గమనించిన స్వేరోస్ ఇంటర్నేషనల్ సంస్థ 2025 సావిత్రిబాయి పూలే జన్మ దినోత్సవం రోజున ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు కూడా ఎంపిక చేసి ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు. ప్రముఖ విద్యావేత్త పరకాల వాస్తవ్యులు నరసయ్య సరిత వృత్తిపర సేవలను కొనియాడారు.

# సీత్లా భవాని పండుగను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సెలవు దినంగా ప్రకటించాలి

**● రాష్ట్ర వ్యాప్తంగా ఒకే రోజు సీత్లా భవాని పండుగ ఘనంగా జరుపుకోవాలిని బీఆర్ఎస్ పార్టీ మండల సోషల్ మీడియా ఇంచార్జ్ బోడ మురళి నాయక్ అన్నారు**



**నర్సంపేట జులై 07(పీసిడబ్ల్యూ న్యూస్):** బంజారా సాంస్కృతి సాంప్రదాయం పకృతి పండుగ అయిన సీత్లా భవాని పశువులు దాటుడు పండుగనుతెలంగాణ రాష్ట్ర బంజారా ప్రజలు 08 తారికు రోజున చాందిని రాత్ శుక్లపక్షం మంగళవారం రోజున జరుపుకోవాలని కోరారు.అదే రోజున తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వము సెలవు దినంగా ప్రకటించాలని ప్రభుత్వానికి కోరారు.పకృతిని ఆరాధించే బంజారా సోదరులు సోదరీమణులు పశు సంపద మంచిగా ఉండాలని ఏడుగురు అమ్మవార్లను పూజిస్తారు పైరు పంటలు గోసంపద అంటు రోగాలు రాకుంట సీత్లా భవాని అమ్మవారు కాపాడుతారని బంజారా ప్రజల విశ్వాసం, బంజారా లు ఆరాధించే ఈ సీత్లా భవాని పండుగను ఏడుగురు అమ్మవార్ల రూపాలలో కొలుస్తారు పండుగను ఘనంగా తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న 30 లక్షల బంజారా బిడ్డలు గ్రామ పెద్దలు సంఘ నాయకులు జాతి పెద్దలు ఒకే రోజున జరుపుకోవాలని కోరారు.

# వృత్తేమో ప్లీడరు ప్రవృత్తేమో లీడరు అతనే మన నాయకుడు మాణిక్ యాదవ్

**● వృత్తిరీత్యా సంగారెడ్డి జిల్లా కోర్టులో**

**● ప్రవృత్తి రీత్యా ప్రతిరోజూ ప్రజా కోర్టులో**




**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం వాస్తవ్యులు,ఎమ్ టెక్, ఎల్ ఎల్ ఎమ్ చదివి అడ్వకేట్ గా వృత్తి బాధ్యతలు, ప్రజల సాధక బాధకాలు ఎరిగిన నాయకునిగా ప్రవృత్తి బాధ్యతలు నెరవేరుస్తున్న మాణిక్ యాదవ్.ప్రజాక్షేత్రం లోనైనా,న్యాయస్థానం లోనైనా వేదిక ఏదైనా కాని ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యం దిశగా పయనిస్తున్న యువనాయకులు ఐలాపూర్ మాణిక్ యాదవ్.ఒక్కో సమస్యపై పోరాడటం, ప్రజలకు న్యాయం సాధించటం,అదే నిజమైన ప్రజాసేవ అని నమ్మి ప్రజలకోసం నడుముకట్టి పయనిస్తున్న ప్రజా నాయకులు.పదవుల కోసం పాకులాడటం అనే నైజం కాదు ఆయనది.పదవి ఉన్నా లేకున్నా శక్తి మేరకు ప్రజల కోసం పని చేసే నాయకులు.పదవులు శాశ్వతం కాదు మనం చేసిన పనులే శాశ్వతం అంటూ నడిచే ప్రజల ధైర్యం అతడు.ప్రజల కోసం ప్రతీ వేదికను ఉద్యమ వేదికగా మార్చడం తన బాధ్యత,యువతకు మార్గదర్శకత్వం ఇవ్వడం తన పథకం అంటూ ప్రజా క్షేత్రంలో దూసుకుపోతున్న ఐలాపూర్ మాణిక్ యాదవ్ కు మంచి ప్రజా జీవితం అలాగే మంచి వ్యక్తిగత జీవితం కలగాలని కోరుకుందాం.

# జూలై 9 సమ్మె నేపథ్యంలో అవగాహన సమావేశం

**● ఉద్యోగులకు కర్తవ్య నిర్వహణపై పిలుపు**

**● సమ్మెకు కారణమైన 18 డిమాండ్లు సింగరేణికి సంబంధించని విషయాలు, జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి.**

**● ఈ అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం సింగరేణి సంస్థకు లేదు**



**భూపాలపల్లి జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** ఈ నెల 9న జాతీయ సంఘాల పిలుపు మేరకు నిర్వహించనున్న జాతీయ స్థాయి సమ్మె నేపథ్యంలో, భూపాలపల్లి ప్రాంతంలోని కేటీకే ఓసీ-3 ప్రాజెక్టులో రెండవ షిఫ్ట్‌లో అవగాహన సమావేశం నిర్వహించబడింది. ఈ సమావేశానికి భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై ఉద్యోగులను ఉద్దేశించి మాట్లాడారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ, సమ్మెకు కారణమైన 18 డిమాండ్లు సింగరేణికి సంబంధించని విషయాలు కావడం తో పాటు, ఈ అంశాలపై నిర్ణయం తీసుకునే అధికారం సింగరేణి సంస్థ కు లేదని స్పష్టంగా తెలిపారు. సమ్మెలో పాల్గొనడం వల్ల జీత నష్టం, ఉత్పత్తి ఉత్పాదకత నష్టం వంటి ప్రతికూల ప్రభావాలు ఉంటాయని ఉద్యోగులకు వివరించారు.సింగరేణి సంస్థ విడుదల చేసిన సమ్మె అవగాహన పోస్టర్ లోని అంశాలను ఈ సందర్భంగా ఉద్యోగులకు వివరించి, విధుల్లో యథాతథంగా హాజరవ్వాలని పిలుపునిచ్చారు.అలాగే, ఒకవేళ జూలై 9 న సమ్మె జరిగినచో భూపాలపల్లి ప్రాంతానికి సుమారుగా రూ. 1.84 కోట్లు ఆర్థిక నష్టం వాటిల్లుతుందని జీఎం తెలిపారు. ఈ సమావేశంలో పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి,మైన్ మేనేజర్లు శ్రీనివాస్, రాంబాబు, మధుసూదన్ , వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీ సాయికృష్ణ మరియు ఇతర అధికారులు పాల్గొన్నారు.



# సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శిగా మూడవసారి ఎన్నికైన నల్లు సుధాకర్ రెడ్డి



**కురవి జూలై 07(పి.సి.డబ్ల్యూ న్యూస్):** కురవి మండలం అయ్యగారి పెల్లి గ్రామానికి చెందిన నల్లు సుధాకర్ రెడ్డి యువజన రంగంలో రైతు సంఘంలో అనేక కీలకమైన బాధ్యతలు నిర్వర్తించి పార్టీ మండల కార్యదర్శిగా నియోజకవర్గ కార్యదర్శిగా పనిచేసే ఆత్మ కమిటీ చైర్మన్ గా విధులు నిర్వర్తిస్తూ జిల్లా సహాయ కార్యదర్శిగా మూడోసారి ఏకగ్రీవంగా ఎన్నికయ్యారుక్షేత్రస్థాయిలో పార్టీ బలోపేతానికి కృషి చేస్తూ, పేద కార్మిక వర్గాల హక్కుల కోసం నిరంతరం మరింత క్రియాశీలకంగా పనిచేస్తానని అన్నారు నా ఎన్నికకు సహకరించిన ప్రతి కార్యకర్తకు నాయకునికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు ఈ ఎన్నిక పట్ల నెల్లూరి నాగేశ్వరరావు కరణం రాజన్న మారగాని బాలకృష్ణ తురక రమేష్ బుర్ర సమ్మయ్య కన్న వెంకన్నలు హర్షం వ్యక్తం చేశారు.

# విధి నిర్వహణలో అప్రమత్తంగా ఉండాలి

**● చర్లపల్లి డివిజన్‌లో డిసి జగన్ ఏఎల్ఓల టీముల పనితీరు పరిశీలన ● సీజనల్ వ్యాధులపై ప్రజలకు విస్తృత అవగాహన కల్పించాలి**



**మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా,జూన్ 7,(పిసిడబ్ల్యూ న్యూస్):**మలేరియా సిబ్బంది పనితీరును సోమవారం చల్లపల్లి డివిజన్లోని ఇండస్ట్రియల్ కాలనీలో డిసి జగన్ పరిశీలించి సీజనల్ వ్యాధులపై మలేరియా సిబ్బంది అవగాహన కల్పిస్తుంది లేనిది అడిగి తెలుసుకున్నారు.డిసి జగన్ మాట్లాడుతూ మలేరియా సిబ్బంది వర్షాకాలం నేపథ్యంలో సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశాలు ఉన్నందున సిబ్బంది ప్రతి ఇంటిని క్షుణ్ణంగా పరిశీలించి ఇంటి యజమాలకు అవగాహన కల్పిస్తూ లార్వా నిలువలను తొలగిస్తూ అవగాహన కల్పించాలని సిబ్బందికి సూచించారు. ఈ కార్యక్రమంలో కాప్రా సర్కిల్ అసిస్టెంట్ ఎంటమాలజిస్ట్ డి. రమేష్ పాల్గొని మలేరియా సిబ్బంది వీధుల నిర్వహణపై డిసీకి వివరించారు.చర్లపల్లి డివిజన్ మలేరియా సిబ్బంది పాల్గొన్నారు.

# దేవన్నపేటలో ఘనంగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ వేడుకలు





**హసన్ పర్తి : జూలై 07(పిసిడబ్ల్యూ న్యూస్):** హనుమకొండ జిల్లా హసన్ పర్తి మండలం దేవన్నపేట గ్రామంలో ఎమ్మార్పీఎస్ కమిటీ, ఆధ్వర్యంలో ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవాన్ని, ఘనంగా నిర్వహించారు. ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు పద్మశ్రీ మందకృష్ణ మాదిగ జన్మదినం సందర్భంగా స్వీట్లు పంచిపెట్టారు. గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు సందెల జగన్ చేతుల మీదుగా ఎమ్మార్పీఎస్ జెండా ఆవిష్కరణ చేశారు. ఆవిష్కరణ అనంతరం సందెల జగన్ మాట్లాడుతూ పద్మశ్రీ మందకృష్ణ మాదిగ సారథ్యంలో తలపెట్టిన ఎమ్మార్పీఎస్ 31వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా అణగారిన కులాల ప్రజలకు ఆత్మ గౌరవ ప్రతీకగా నిజమైన పండుగ రోజు అని అన్నారు. అలాగే హసన్ పర్తి మండల మాదిగ జర్నలిస్టు ఫోరం అధ్యక్షుడు సందెల రాజు పాల్గొని మాట్లాడుతూ ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ సారథ్యంలో 30 సంవత్సరాలుగా ఏబిసిడి వర్గీకరణ సాధించు కొనుటకై అలుపెరుగని పోరాటం చేసిన గొప్ప ఘనత ఎమ్మార్పీఎస్ ఉద్యమం అని మాదిగలంతా ఏకమై కలిసికట్టుగా ఉండాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెస్పి మండల అధ్యక్షుడు సందెల యాదగిరి, ఎమ్మార్పీఎస్ సీనియర్ నాయకులు నందిపాక మొగిలి, ఎమ్మార్పీ మండల అధ్యక్షుడు నందిపాక అరవింద్, ఏమ్మర్పిఎస్ ప్రధాన కార్యదర్శి సింగారపు రాజేష్, కోశాధికారి కందుకూరి ప్రవీణ్, సందెల పౌల్, నందిపాక రాజు, రవీందర్, సురేష్ ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# నూతన ఎలక్ట్రిక్ టు వీలర్ వెహికల్ షోరూమ్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా జహీరాబాద్ నియోజకవర్గంలో కేవీజిఎమ్ గ్రూప్ కి సంబందించిన యో బైక్స్ ఎలక్ట్రిక్ టు వీలర్ వెహికల్ షోరూమ్ ను ప్రారంభించి, ప్రొప్రైటర్ శ్రీనివాస్ కి శుభకాంక్షలు తెలిపిన జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మాణిక్ రావు, జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం, సీనియర్ నాయకులు నామ రవికిరణ్,ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్,యువ నాయకులు మిథున్ రాజ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, చిన్న రెడ్డి, రాజేందర్ రెడ్డి, దీపక్,రాథోడ్ భీమ్ రావ్ నాయక్, మోహన్ చౌహన్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డదిడ్డంగా ఉన్న విద్యుత్ స్తంభాలను తొలగించి నూతన లైన్లు ఏర్పాటు చేయాలి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పటాన్చెరు డివిజన్ పరిధిలోని సాయిరాం నగర్ కాలనీ చిన్నవాగు వరకు రోడ్డులో అడ్డదిడ్డంగా ఉన్న విద్యుత్ స్థంబాల తొలగింపు చేపట్టాలని గత ఫిబ్రవరి నెలలోనే జి హెచ్ ఎమ్ సి నిధులు 10 లక్షల రూపాయలు మంజూరైనప్పటికీ స్తంభాల తొలగింపు జరగలేదు. ఈ విషయమై పటాన్చెరువు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ విద్యుత్ శాఖ డీఈ భాస్కర రావు ని కలిసి రోడ్డులో అడ్డంగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాలను తొలగించి వరుస క్రమంలో ఏర్పాటు చేయాలని కోరడం జరిగింది.కాగా ఈరోజు 10 లక్షల రూపాయల జిహెచ్ఎంసి నిధులతో సాయిరాం నగర్ కాలనీలోని చిన్నవాగు వరకు రోడ్డులో అడ్డుగా ఉన్నటువంటి విద్యుత్ స్తంభాల తొలగింపు పనులను విద్యుత్ శాఖ వారు చేపట్టడం జరిగింది. స్తంభాల తొలగింపు పనులను కార్పొరేటర్ దగ్గరుండి పర్యవేక్షించారు.

# రోటరీ క్లబ్ కార్యదర్శిగా గంగోజుల నరేష్

**హనుమకొండ, జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** 2025-26 సంవత్సరానికి రోటరీ క్లబ్ ఆఫ్ కార్యదర్శిగా గంగోజుల నరేష్ ఎన్నికయ్యారు. ఈ మేరకు సోమవారం రోటరీ క్లబ్ కార్యవర్గం ప్రకటించింది. హనుమకొండ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార కార్యక్రమంలో క్లబ్ కార్యదర్శిగా గంగోజుల నరేష్ , అధ్యక్షులు గా బేతి రవీందర్ రెడ్డి, కోశాధికారిగా మిరియాల రాజ్ కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. ఈ కార్యక్రమంలో రోటరీ క్లబ్ కార్యవర్గం నాయకులు, సభ్యులు పాల్గొన్నారు.



# ఆశాడ ఏకాదశి ద్వాదశ ఉత్సవాలను నిర్వహించిన ఆర్య వైశ్య సంఘం

● రుక్మిణి పాండురంగ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజలో పాల్గొన్న ఎమ్మెల్యే







**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** ఆషాఢ ఏకాదశి ఉత్సవాలలో, రుక్మిణీ పాడురంగ మందిరంలో నిర్వహించిన ప్రత్యేక పూజలలో పాల్గొనాలని ఆహ్వానించిన మేరకు జహీరాబాద్ శాసనసభ్యులు కొనింటి మానిక్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆర్య వైశ్య సంఘం అధ్యక్షులు బెజుగం రాజ్ గోపాల్,ప్రధాన కార్యదర్శి నామ రవికిరణ్,మాజీ మున్సిపల్ చైర్మన్ అల్లాడి నర్సింలు,మాజీ కేతకీ సంగమేశ్వర ఆలయ చైర్మన్ వెంకటేశం, వ్యాపారవేత్త అల్లాడి వీరేశం,కల్వ చంద్రశేఖర్,తదితరులు ఎమ్మెల్యేని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో జహీరాబాద్ మండల పార్టీ అధ్యక్షులు తట్టు నారాయణ,మొగుడంపల్లి మండల పార్టీ అధ్యక్షులు సంజీవ్ రెడ్డి, ఝరాసంఘం మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశం,కోహీర్ మండల పార్టీ అధ్యక్షులు నర్సింలు, ఎస్సి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు బండి మోహన్,మాజీ పట్టణ అధ్యక్షులు మోహిద్దీన్,యువ నాయకులు మిథున్ రాజ్,ఎస్సి సెల్ పట్టణ అధ్యక్షులు శివప్ప, చిన్న రెడ్డి, రాజేందర్ రెడ్డి, దీపక్,రాథోడ్ భీమ్ రావ్ నాయక్, మోహన్ చౌహన్, విజయ్ రాథోడ్ తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక ఎన్నికలలో బీజేపీ గెలుపు ఖాయం...

- కరీంనగర్ పార్లమెంట్ పరిధిలో బీజేపీ మండలాధ్యక్షులతో బండి సంజయ్ భేటీ
- అత్యధిక స్థానాలను కైవసం చేసుకోవడమే లక్ష్యంగా పనిచేయాలని పిలుపు
- ఎన్నికల్లో గెలుపు బాధ్యతను భుజాన వేసుకోవాలని సూచన
- స్థానిక సంస్థల అభివృద్ధిలో కేంద్ర పాత్రను ఇంటింటా ప్రచారం చేయాలన్న సంజయ్
- నిధులివ్వకుండా పంచాయతీలకు చేస్తున్న అన్యాయంపై ఊరూరా చెప్పాలని బండి





**కరీంనగర్,జూలై7(పీసీడబ్ల్యూ న్యూస్):** కరీంనగర్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో స్థానిక సంస్థల ఎన్నికల పోరుకు కమల దళం సై అంటోంది. రాబోయే పంచాయతీ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకునేందుకు సిద్ధమైంది. అందులో భాగంగా స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించేందుకు అనుసరించాల్సని వ్యూహం, చేపట్టాల్సిన కార్యక్రమాలపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ కొద్దిసేపటి క్రితం కరీంనగర్ లోని రేకుర్తి రాజశ్రీ గార్డెన్ లో పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలోని పార్టీ మండలాధ్యక్షులతో అంతర్గత సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక సంస్థల్లో పోటీ చేసేందుకు ఆసక్తి చూపే వాళ్లెందరున్నారు? అని అడిగిన ప్రశ్నకు దాదాపు అందరూ ఎన్నికల్లో పోటీకి సిద్ధమని చేతులెత్తారు. ఈ నేపథ్యంలో వాళ్లను ఉద్దేశించి సంజయ్ ప్రసంగిస్తూ ఏమన్నారంటేస్థానిక సంస్థల్లో వాతావారణం బీజేపీకి అనుకూలంగా ఉంది. స్థానిక ఎన్నికల్లో పార్టీ హవా ఎంత ముఖ్యమో, ఆ పార్టీ నుండి పోటీ చేసే అభ్యర్థికి ఉన్న ఇమేజ్ కూడా అంతే ముఖ్యం. దీనిని ద్రుష్టిలో ఉంచుకని మీ పంచాయతీ, మండల, మున్సిపాలిటీల పరిధిలో వ్యక్తిగత ఓటు బ్యాంకు ఉన్న నాయకులంతా పోటీలో ఉండాలి. మిగిలిన వారంతా ఎన్నికల్లో పార్టీని గెలిపించే బాధ్యతను భుజాన వేసుకోవాలి. ఈ ఎన్నికల్లో అత్యధిక స్థానాలను కైవసం చేసుకుందాం. ఆ కసితో నేను పనిచేస్తున్నా. మండలాధ్యక్షులు సైతం తమ తమ మండలాల పరిధిలో అత్యధిక సర్పంచ్, వార్డు కౌన్సిలర్ స్థానాలను గెలిపించే బాధ్యతను తీసుకోవాలి. అందుకు తగిన ప్రణాళికను రూపొందించుకుని ఎన్నికల రంగంలోకి దిగాలి.స్థానిక సంస్థల ఎన్నికల్లో ప్రధానంగా రెండు అంశాలను ప్రచారం చేయాలి. 10 ఏళ్ల బీఆర్ఎస్ పాలనలో నిధులివ్వకుండా స్థానిక సంస్థలను ఏ విధంగా నీరుగార్చింది? అభివృద్ధి పనులు చేసిన సర్పంచులకు బిల్లులివ్వకుండా ద్రోహం చేసిందనే విషయంతోపాటు 19 నెలల కాంగ్రెస్ పాలనలో పంచాయతీలకు నిధులివ్వకుండా, కనీస అభివృద్ధి పనులు చేయకుండా ఏ విధంగా నష్టం చేకూరుస్తుందనే అంశాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలి. దీంతోపాటు గత 11 ఏళ్లలో పంచాయతీలు అభివృద్ధి చెందాయంటే నరేంద్రమోదీ ఆధ్వర్యంలోని కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులతోనే సాధ్యమైందనే అంశాన్ని ఇంటింటికీ తీసుకెళ్లాలి. రైతు వేదికలు, పల్లె ప్రక్రుతి వనాలు, సీసీ రోడ్లుసహా స్మశాన వాటికల నిర్మాణం దాకా కేంద్రం ఇచ్చిన నిధులతోనే నిర్మించారనే విషయాన్ని ఇంటింటికీ, గల్లీగల్లీకి తీసుకెళ్లాలి.

# విలీన గ్రామాల అభివృద్ధికి ప్రత్యేక ప్రణాళిక

● పటేల్ గూడ పరిధిలో కోటి పది లక్షల రూపాయలతో సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన ● పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి





**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** సంగారెడ్డి జిల్లా పటాన్ చెరువు నియోజకవర్గం అమీన్పూర్ మున్సిపల్ పరిధిలో విలీనమైన గ్రామపంచాయతీల అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిస్తూ అభివృద్ధి పథంలో ముందుకు తీసుకుని వెళ్తున్నామని పటాన్చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. అమీన్పూర్ మున్సిపల్ పరిధిలోని పటేల్ గూడ హరివిల్లు కాలనీ, ఇందిరమ్మ కాలనీలలో ఒక కోటి పది లక్షల రూపాయల అంచనా వ్యయంతో చేపట్టనున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులకు ఆయన శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెల్యే జిఎంఆర్ మాట్లాడుతూ విలీన గ్రామాల పరిధిలో ఏర్పడుతున్న నూతన కాలనీలలో మౌలిక వసతుల కల్పనకు ప్రథమ ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. ప్రధానంగా సిసి రోడ్లు,అండర్ గ్రౌండ్ డ్రైనేజీలు, వీధిదీపాల ఏర్పాటుకు కృషి చేస్తున్నామని తెలిపారు. ప్రభుత్వం అందించే నిధులతోపాటు సిఎస్ఆర్ నిధులతో అభివృద్ధి పనులకు నిధులు కేటాయిస్తున్నామని పేర్కొన్నారు. ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలను సైతం అర్హులకు మాత్రమే అందిస్తున్నామని తెలిపారు. అభివృద్ధిలో ప్రతి ఒక్కరూ భాగస్వాములైనప్పుడే సత్ఫలితాలు వస్తాయని తెలిపారు. కిష్టారెడ్డిపేట గ్రామ పరిధిలోని శ్రీరామ్ నగర్ కాలనీ మీదుగా సంగమేశ్వర స్వామి దేవాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణానికి నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చారు.

# పీసీడబ్ల్యూ న్యూస్ కథనానికి స్పందన

● మా రోడ్డు చుడండి సారూ అనే పీసీడబ్ల్యూ న్యూస్ పత్రిక కథనానికి స్పందన ● కృతజ్ఞతలు తెలిపిన గ్రామ ప్రజలు






PCW తెలుగు దినపత్రిక

మా రోడ్డు చూడండి సారూ...

• గ్రామ ప్రజల ఆవేదన

epaper.pcwnews.in - Date: 27 Jun 2025 - Page 3
PCW News Broadcasting Pvt Ltd

**ఖానాపూరం జులై 07 (పీసీడబ్ల్యూ న్యూస్):** మా రోడ్డు చుడండి సారూ గ్రామ ప్రజల ఆవేదన అనే కథనానికి స్పందించిన గ్రామ కార్యదర్శి ఖానాపూరం మండలలోని వేప చెట్టు తండా లోని వర్షం నీరుకు రోడ్డు రాకపోకలు బందు అని రాసిన పీసీ డబ్ల్యూ న్యూస్ లో వచ్చిన కథనానికి స్పందించిన గ్రామ కార్యదర్శి, సమస్య పరిష్కారించినందుకు గ్రామ ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.అలాగే గ్రామంలో మురికి నీరు ఆగకుండా పైపు లైన్ తీసి తీసారు అని గ్రామ ప్రజలు తెలిపారు.

# నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశాలకు ఆన్‌లైన్ ద్వారా దరఖాస్తులు

● జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ



**భూపాలపల్లి, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అడ్మిషన్ల కరపత్రాన్ని ఆవిష్కరించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ 2026-27 విద్యా సంవత్సరానికి నోటిఫికేషన్ విడుదల చేసినట్లు తెలిపారు. చివరి తేది జూలై 29, 2025 వరకు ఉన్నట్లు పేర్కొన్నారు. జవహర్ నవోదయ విద్యాలయాల్లో 6వ తరగతిలో ప్రవేశం కోసం 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ఆన్‌లైన్ దరఖాస్తుల్ని ఆహ్వానింలస్తున్నారని, ఈ నోటిఫికేషన్‌ను నవోదయ విద్యాలయ సమితి విడుదల చేసినట్లు తెలిపారు. దరఖాస్తు చేయు విద్యార్థులు https://navodaya.gov.in వెబ్‌సైట్ ద్వారా దరఖాస్తు చేసుకోవచ్చునని ఆయన సూచించారు. అర్హతలువిద్యార్థులు జిల్లా స్థానిక నివాసితులై ఉండాలి. 2025-26 విద్యా సంవత్సరంలో 5వ తరగతి చదువుతూ ఉండాలి. 2014 మే 1 నుండి 2016 జూలై 31 మధ్య జన్మించినవారు మాత్రమే అర్హులు. ప్రభుత్వ / ప్రభుత్వ గుర్తింపు పొందిన పాఠశాలలో 3వ మరియు 4వ తరగతులు పూర్తిచేసి ఉండాలి. అన్ని పాఠశాలలకు సమాచారం అందించి విద్యార్థులు దరఖాస్తు చేయు విధముగా అవగాహన కల్పించాలని డీఈఓ కు సూచించారు. **పరీక్షా నిర్వహణ తేదీ:** డిసెంబర్ 13, 2025 విద్యార్థులు ఈ అవకాశాన్ని వినియోగించుకోవాలని, ఉత్తమ విద్యా బోధన కలిగిన నవోదయ విద్యాలయాల్లో ప్రవేశానికి దరఖాస్తు చేసుకోవాలని కోరారు. సమాచారం కొరకు 9110782213, 7993263431హెల్ప్ లైన్ నంబర్ల కు కాల్ చేయాలని ఆయన సూచించారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జవహర్ నవోదయ కళాశాల ప్రిన్సిపాల్ పూర్ణిమ, .డీఈఓ రాజేందర్, నవోదయ కళాశాలమాథ్స్ ఉపాధ్యాయులు సురేష్, లిబ్రేరియన్ లక్ష్మా రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# గుండ్లపల్లి-పొత్తూరు డబుల్ రోడ్డు పనులకు మోక్షం...

- పెండింగ్ బిల్లుల చెల్లింపునకు డిప్యూటీ సీఎం హామీ
- శీఘ్రగతిన పూర్తి చేయించాలని ఎమ్మెల్యేకి ఆదేశం
- మంత్రి భట్టి సానుకూల స్పందనతో గన్నేరువరం నేతల్లో ఆనందం







**మానకొండూర్,జులై7(పీసీడబ్ల్యూ న్యూస్):** గన్నేరువరం మండలం గుండ్లపల్లి నుంచి పొత్తూరు మార్గంలో డబుల్ రోడ్ పనుల నిలిపివేతకు కారమమైన పెండింగ్ బిల్లుల చెల్లింపునకు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి,రాష్ట్ర ఆర్థికశాఖా మంత్రి మల్లు భట్టి విక్రమార్క హామీ ఇచ్చారు. మానకొండూర్ ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ నేతృత్వంలో గన్నేరువరం మండల కాంగ్రెస్ నాయకులతో సోమవారం హైదరాబాద్ లోని సచివాలయంలో భట్టిని కలిసినప్పుడు ఈ మేరకు ఆయన స్పష్టమైన హామీ ఇచ్చారు. రూ.71 కోట్లలో చేపట్టిన గుండ్లపల్లి-పొత్తూరు మార్గంలో చేపట్టిన డబుల్ రోడ్డు నిర్మాణ పనులకు బిల్లులు మంజూరు కాకపోవడంతో కాంట్రాక్టర్ పనులు ఆపేయడంతో రోడ్డు పనులు అర్థంతరంగా నిలిచిపోయాయని, దీంతో ప్రజలు,వాహనదారులు ఇబ్బందులకు గురవుతున్నారని, మరీ ముఖ్యంగా వర్షాకాలంలో మరింత అవస్థలు పడాల్సి వస్తున్నదని వారు ఉప ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వచ్చారు. ముందుగా కాంట్రాక్టర్ కు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు వెంటనే ఇవ్వాలని వారు కోరారు. దీనికి సానుకూలంగా స్పందించిన భట్టి విక్రమార్క పెండింగ్ బిల్లుల విషయమై శాఖ అధికారులతో మాట్లాడి ఆ బిల్లుల చెల్లింపులు చేపట్టేందుకు సత్వర చర్యలు తీసుకుంటానని ఆయన హామీ ఇచ్చారు. ఈ విషయంలో ప్రతి పక్షాల అనవసర ఆందోళనలతో ఆ ప్రాంత ప్రజలు, ఎవరు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, బిల్లుల చెల్లింపులు చేపడుతున్నందున పెండింగ్ పనులు పూర్తి చేసేందుకు చర్యలు తీసుకోవాలని ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లిని ఆదేశించారు. భట్టిని కలిసిన బృందంలో ఎమ్మెల్యే డాక్టర్ కవ్వంపల్లితోపాటు కాంట్రాక్టర్ కమాలొద్దీన్, గన్నేరువరం మండల కాంగ్రెస్ అధ్యక్షుడు ముస్కు ఉపేందర్ రెడ్డి, నాయకులు అల్లూరి శ్రీనాథ్ రెడ్డి, కొమ్మెర రవీందర్ రెడ్డి, అలువాల కోటి, జువ్వాడి మన్మోహన్ రావు, చింతల శ్రీధర్ రెడ్డి, బొడ్డు సునిల్, సంగు వేణు, బద్దం సంపత్ రెడ్డి, దుండు మల్లేశం, చింతలపల్లి నర్సింహారెడ్డి, బూర వెంకటేశ్, మాతంగి అనిల్, వరుకోలు వెంకట్, డాక్టర్ నర్సయ్య, తిరుపతిగౌడ్ తదితరులు ఉన్నారు.

# కాంగ్రెస్ ఆధ్వర్యంలో రాస్తారోకో.. కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం...



**బయ్యారం,జులై 7(పి సి డబ్ల్యూ న్యూస్):** ఈ నెల 4వ,తేదిన మాజీ ఎమ్మెల్యే హరిప్రియ అర్హులైన వారికి ఇందిరమ్మ ఇల్లు, బయ్యారం చెరువుకు సీతారామ ప్రాజెక్టు నీళ్లను ఇవ్వాలని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తూ బయ్యారం మండల తాహశీల్దార్ కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించారు. దీనిపై సోమవారం కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సొసైటీ చైర్మన్ మూల మధుకర్ రెడ్డి రైతులతో కలిసి బయ్యారం బస్టాండ్ సెంటర్ లో రాస్తారోకో నిర్వహించి,బిఆర్ఎస్ పార్టీ మాజీ ముఖ్యమంత్రి చంద్రశేఖర రావు దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. మధుకర్ రెడ్డి మాట్లాడుతూ టి ఆర్ఎస్ పార్టీ ఇల్లందు నియోజకవర్గాన్ని అన్ని విధాల అభివృద్ధి చేస్తుందనే నమ్మకంతో 2014 సంవత్సరంలో టిఆర్ఎస్ పార్టీలో చేరామని చేరిన తర్వాత నియోజకవర్గానికి చేసింది ఏమీ లేదని విమర్శించారు. సీతారామ ప్రాజెక్టు నుండి రోల్లపాడు ద్వారా నీటిని బయ్యారం చెరువు రిజర్వాయర్ గా చేసి ఈ ప్రాంత అభివృద్ధి చేస్తామంటే మోసపోయి పార్టీలో కొనసాగామని అన్నారు. హరిప్రియ ఎమ్మెల్యేగా ఉన్న సమయంలో సీతారామ ప్రాజెక్టు నుండి డి.పి.ఆర్ తెచ్చామని అబద్ధం చెబుతూ ఈ ప్రాంత ప్రజలను మోసం చేస్తున్నారని 3200 కోట్ల నిధులు,డి.పి.ఆర్ చేసి నీళ్లు తెస్తామంటే మీమేమైనా, రైతులు అడ్డగించామా అని ప్రశ్నించారు. కొంత మంది ఈ ప్రాంతంలోని కొన్ని పార్టీలు స్థానిక ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని ప్రజలను మోసగించేందుకు బయ్యారం చెరువును వాడుకుంటున్నారని విమర్శించారు. ఇప్పటికైనా చిత్తశుద్ధి ఉంటే బయ్యారం చెరువుకి నీటిని తరలించి,ఈ ప్రాంత అభివృద్ధికి కాంగ్రెస్ పార్టీ చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లో తీసుకువెళ్లి సహకరించాలని కోరారు. ఎమ్మెల్యే కోరం కనకయ్య సహకారంతో దేవాదుల ప్రాజెక్టు నీళ్లను బయ్యారం చెరువుకు తీసుకువచ్చేందుకు అనేక మార్లు పాకాల, కొత్తగూడ, గంగారం మండలాల పరిసర ప్రాంతాలలో పర్యటించామని అక్కడికి నీటిని తరలించి పందిపంపుల వాగులోనికి ఆ నీటిని విదిలిస్తే గ్రావిటీ ద్వారా బయ్యారం చెరుకు అందడం ద్వారా రెండు పంటలకు రైతులకు చేరువ అవుతుందని తాపత్రయ పడుతున్నామని దీనిని విస్మరించి రాజకీయ లబ్ధి పొందేందుకు బిఆర్ఎస్ పార్టీ అబద్ధ ప్రచారం చేస్తుందని విమర్శించారు. ఈ కార్యక్రమంలో ప్రభాకర్ రెడ్డి, సుధాకర్ రెడ్డి,వెంకటపతి చాపల శ్రీను,నాగేశ్వరరావు, పగడాల శీను,చెరుకుపల్లి నరసయ్య, నాగమణి రైతులు పాల్గొన్నారు.

# కెసిఆర్ దిష్టిబొమ్మ దగ్ధం చేస్తే హీరో.. అవుతావా..!

- నీ నైజం మండలంలో తెలవంది ఎవరికి ...?
- అధికారం ఎక్కడుంటే అక్కడే నీ పాగ..!
- నీచ రాజకీయాలకు పాల్పడితే ప్రజలే బుద్ధి చెబుతారు.
- బి.ఆర్.ఎస్ ముఖ్య నేతల ఫైర్..



**బయ్యారం,జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** అధికారం ఎక్కడుంటే అక్కడ ఉండే మధుకర్ రెడ్డి నీ నైజం బయ్యారం మండల ప్రజలకు తెలియదా.. బిఆర్ఎస్ పార్టీలో ఉన్నన్ని రోజులు కేసిఆర్ కు పాలాభిషేకం చేస్తివి , కాంగ్రెస్ అధికారంలోకి రాగానే బిఆర్ఎస్ పార్టీ దయ్యం అయిందా...? అంటూ బిఆర్ఎస్ జిల్లా,మండల నేతలు ఏనుగుల ఐలయ్య, మండల అధ్యక్షుడు తాత గణేష్ ,సొసైటీ ఉపాధ్యక్షుడు గంగుల సత్యనారాయణ కాంగ్రెస్ పార్టీ నాయకులపై ఘాటు విమర్శలు చేశారు. సోమవారం కోదండరామ ఫంక్షన్ హాల్ లో బిఆర్ఎస్ పార్టీ ముఖ్య నాయకులు విలేకరుల సమావేశం నిర్వహించి మాట్లాడుతూ 2014 నుండి 2018 వరకు కాంగ్రెస్ పార్టీలో బిఫామ్ పై గెలిచి కెసిఆర్ దేవుడంటూ అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీలో చేరి సీతారామ ప్రాజెక్టు 2016 -17 సంవత్సరంలో కుడి,ఎడమ కాలువల నుండి త్రాగు, సాగునీటి కోసం ప్రాజెక్టు నిర్మాణం కోసం పార్టీ పాటు పడిందని ఆనాడు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి అప్పుడే కదా గెలిచింది. పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి వైసీపీ నుండి గెలిచి అధికార పార్టీలో చేరారని ఆనాడు ఇల్లందు నియోజకవర్గంలో నుండి కోరం కనకయ్య ఎమ్మెల్యేగా గెలిచి కుడి కాలువ రోల్లపాడు నుండి బయ్యారం చెరువుకు నీటిని తరలిస్తామని డిపిఆర్ తయారు చేసి దానిని కొంత మంది తమ స్వార్ధ ప్రయోజనాల కోసం రైట్ కెనాల్ ను మరిచి ప్రాజెక్టు నీటిని పాలేరుకు తరలిస్తున్న నోరు మెదపని, ఆనాటి ,నేటి ఎమ్మెల్యే కోరం కనకయ్య కాదా.. అని నేడు ప్రభుత్వంలో ఉండి దానిని ఎందుకు అడ్డుకోవడం లేదని, అధికారం ఎక్కడుంటే అక్కడ వాళ్ళు ఉండటమే ద్యేయంగా పని చేస్తున్నారని,ఎద్దేవా చేశారు. ఎవరిని మోసం చేయ్యాలని కేసీఆర్ బొమ్మలతో రాస్తారోకోలు నిర్వహించి దహనాలు చేయడం ఏమిటని ప్రశ్నించారు. కెసిఆర్ ప్రభుత్వ పాలనలో అన్ని పదవులు అందుకొని నేడు కేసిఆర్ అధికారం పోయేసరికి దయ్య మయ్యారా అంటూ, నైతిక విలువలు ఉంటే .. దమ్ముంటే బిఆర్ ఎస్ బిక్ష తో పదవిలో ఊరేగుతున్న సొసైటీ చైర్మన్ పదవికి రాజీనామా చేయాలని తీవ్ర విమర్శలతో ఖండించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ దయాదాక్షిన్యాలతో సొసైటీ చైర్మన్ అయి మండల ప్రజలలో, రైతులలో అపోహలు సృష్టిస్తూ.. హీరో కావాలని చూస్తున్నావా అని, సీతారామ ప్రాజెక్టు నీటిని తరలించక పోతున్న కొత్త డ్రామాకు కాంగ్రెస్ నాయకులు తెరలేపారని, దుమ్ముగూడెం ప్రాజెక్టు నుండి గోదావరి నీటిని తెస్తామని, కల్లబొల్లి కబుర్లు చెబుతూ, మరోసారి మోసం చేసేందుకు,స్తానిక ఎమ్మెల్యే, ఇక్కడి కాంగ్రెస్ నాయకులు పని చేస్తున్నారని ఆరోపించారు. మరో ఐదు సంవత్సరాలు ఇదే కాలయాపనతో రైతుల నోళ్లల్లో మట్టి పోయాలని చూస్తున్నారని, దీనిని రైతులు గమనించాలని అన్నారు. హరిప్రియ 2018లో కాంగ్రెస్ పార్టీ నుండి గెలిచి నియోజకవర్గ అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలోకి చేరారని గుర్తు చేశారు .20-23 సంవత్సరంలో అప్పటి ముఖ్యమంత్రి కేసిఆర్ ఆదేశాలతో మాజి మంత్రి సత్యవతి రాథోడ్ సహకారంతో కుడి కాలువ ద్వారా బయ్యారం చెరువు కు నీటిని అందించేందుకు మాజి ఎమ్మెల్యే హరిప్రియ 3200 కోట్లతో డి.పి.ఆర్ తయారు చేసి 2023 లో ఆర్థిక శాఖకు ఇచ్చారని, వారి వద్ద పెండింగ్ ఉంటే, ఫైలు కదిలించలేని కాంగ్రెస్ నాయకులు అవాకులు చవాకులు పేలుతున్నారని మండిపడ్డారు. ఇదే కాకుండా మున్నేరు ప్రాజెక్ట్ కు 162 కోట్ల రూపాయలతో పొంగులేటి,తుమ్మల,బట్టి, ముగ్గురు మంత్రులు పాలేరుకు నీటిని తరలించేందుకు కుట్రలు పన్నుతూ ఇక్కడి ప్రాంతాన్ని ముంపు ప్రాంతంగా తయారు చేసేందుకు,నీటిని కొల్లగొట్టేందుకు మరో పతక రచన చేస్తున్నారని ఇది కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న పాశవీక చర్యలని, దీనిని నియోజకవర్గ ,మండల రైతులందరూ ముక్తకంఠంతో ఖండించాలని, ఈ ప్రాజెక్టు నిర్మాణం అయితే బయ్యారం రైతులకు తీరని నష్టం కలుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ప్రభుత్వం బయ్యారం చెరువుకు గోదావరి నీటిని తరలించి సస్యశ్యామలం చేయాలని డిమాండ్ చేశారు. లేనియెడల దశల వారి ఆందోళన, ఉద్యమాల కార్యక్రమం చేపడతామని హెచ్చరించారు. కాంగ్రెస్ నాయకుల కల్లబొల్లి మాటలు విని మరోసారి మోసపోవద్దని హితవు పలికారు. రాబోయే రోజుల్లో ,కాంగ్రెస్ పార్టీ ఈ ప్రాంతంలో నాయకుల తప్పుడు విధానాల తో భూస్థాపితం అవుతుందని స్థానిక సంస్థల ఎన్నికల నేపథ్యంలో తమ ఉనికిని చాటేందుకు బిఆర్ఎస్ పార్టీపై అవాకులు ,చవాకులు పేలుతూ మీడియా ముందుకు వస్తూ షో చేస్తున్నారని, దుయ్యబట్టారు. ఈ కార్యక్రమంలో జరుపల శీను, లక్ష్మణ్ నాయక్, వీరభద్రం, శోభన్, సంపత్, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## ప్రజావాణిలో వచ్చిన పెండింగ్ దరఖాస్తులు వెంటనే పరిష్కరించాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ జిల్లా అధికారులను ఆదేశించారు**



**భూపాలపల్లి, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 63 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు వచ్చే సోమవారం లోపు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచే యాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచడం వల్ల ప్రజావాణి కార్యక్రమ లక్ష్యం నెరవేరదని కలెక్టర్ అన్నారు. ప్రజల సమస్యలను వేగంగా పరిష్కరించడమే ఈ కార్యక్రమ ధ్యేయమని ఆయన తెలిపారు. రెవెన్యూ, స్థానిక సంస్థల అదనపు కలెక్టర్లు అశోక్ కుమార్, విజయలక్ష్మి, అన్ని శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## ఇసుక అక్రమ రవాణాను అరికట్టేందుకు పటిష్టమైన చర్యలు చేపట్టాలి

**- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**



**భూపాలపల్లి, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం ఐడిఓసి కార్యాలయ సమావేశపు హాలులో రెవెన్యూ, టిఎస్ఎండిసి, ఇరిగేషన్, పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, ఆర్డబ్ల్యూఎస్, భూగర్భ జల శాఖ అధికారులతో జిల్లా కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఉచితంగా ఇసుకను అందించడం జరుగుతుందని తెలిపారు. ఉచిత ఇసుక రవాణాలో అక్రమాలకు తావు లేకుండా అధికారులు పటిష్ట చర్యలు తీసుకోవాలని తెలిపారు. జిల్లాలోని ఇసుక రీచ్ లను గుర్తించి జియో ట్యాగింగ్ చేయాలని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మిస్తున్న లబ్ధిదారులకు ఇసుకను అందించేందుకు రవాణా జరిగే కిలోమీటర్ల దూరాన్ని బట్టి రవాణా ఛార్జీలను నిర్ణయించాలని తెలిపారు. జిల్లాలో పెండింగ్ లో ఉన్న ఇసుక రీచ్ ల అనుమతుల కోసం నివేదికలు అందించాలని అధికారులకు సూచించారు. అనంతరం మన ఇసుక వాహనం మొబైల్ యాప్ పవర్ పాయింట్ ప్రజెంటేషన్ ను అధికారులతో కలిసి పరిశీలించి మన ఇసుక వాహనం అనే మొబైల్ యాప్ తీసుకురావడం వల్ల కలిగే ప్రయోజనాలను అధికారులతో చర్చించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ అశోక్ కుమార్, టి ఎస్ ఎంఐడి సి, ఇరిగేషన్ పోలీస్, రవాణా, పంచాయతీరాజ్, భూగర్భ జల శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## నేటివ్ ఇండియన్స్ ఫోరం సంగారెడ్డి జిల్లా అధ్యక్షునిగా రాహుల్ నియామకం

**- భారత ములవాసుల ఫోరం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా రాహుల్**

**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్):** సంగారెడ్డి జిల్లా భారత మూల వాసుల ఫోరం ఎంప్లాయిస్ యూనియన్ జిల్లా అధ్యక్షులుగా సంగారెడ్డి పట్టణానికి చెందిన ఎం. రాహుల్ ను నియమిస్తూ జాతీయ అధ్యక్షుడు బీరయ్య యాదవ్ నియామక పత్రం అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఈ దేశంలోని ములవాసుల అభివృద్ధి, వారి సంస్కృతిని కాపాడుకోవడం కోసం కృషి చేస్తుందని అన్నారు. యువతలో చైతన్యం కోసం కృషి చేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో ఫోరం జిల్లా అధ్యక్షులు బత్తుల విక్రమ్, సభ్యులు శేఖర్ తదితరులు పాల్గొన్నారు.



# చెల్పూర్‌లో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఉచిత కంటి వైద్య శిబిరం

**• 1500 మందికి పరీక్షలు, 250 మందికి శస్త్రచికిత్సలకు హైదరాబాద్‌కు తరలింపు**

**హుజురాబాద్,జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** హుజురాబాద్ మండలం చెల్పూర్ గ్రామంలో జయన్న ఫౌండేషన్ ఆధ్వర్యంలో సోమవారం ఉచిత కంటి వైద్య శిబిరం విజయవంతంగా నిర్వహించారు. చెల్పూర్‌తో పాటు సిర్సపల్లి, వెంకట్రావుపల్లె, పోతిరెడ్డిపేట, జూపాక, బోత్తలపల్లె వంటి పలు గ్రామాల నుండి దాదాపు 1500 మంది గ్రామస్తులు తమ కంటి సమస్యలకు పరీక్షలు చేయించుకునేందుకు తరలివచ్చారు.గ్రామ ప్రజల కంటి సమస్యలను దృష్టిలో ఉంచుకొని ఏర్పాటు చేసిన ఈ శిబిరానికి ఉదయం నుంచే వందలాది మంది తరలివచ్చారు. హైదరాబాద్‌లోని శంకర్ ఐ హాస్పిటల్ నుండి వచ్చిన అనుభవజ్ఞులైన వైద్య నిపుణుల బృందం అత్యాధునిక పరికరాలతో సుమారు 1500 మందికి పూర్తిస్థాయి కంటి పరీక్షలు నిర్వహించింది. కంటిచూపు, శుక్లాలు, గ్లకోమా వంటి వివిధ రకాల సమస్యలను ఈ పరీక్షల్లో గుర్తించారు.పరీక్షల అనంతరం, ప్రాథమిక అంచనా ప్రకారం 250 మందికి కంటి ఆపరేషన్లు అవసరమని వైద్యులు గుర్తించారు. సరైన సమయంలో



శస్త్రచికిత్సలు చేయించుకోకపోతే కంటిచూపు కోల్పోయే ప్రమాదం ఉందని గుర్తించిన వైద్యులు, వారికి తక్షణమే ఆపరేషన్లు చేయించేందుకు ఏర్పాట్లు చేశారు. ఆపరేషన్లు అవసరమైన ఈ 250 మందిని మెరుగైన వైద్యం, శస్త్రచికిత్సల కోసం హైదరాబాద్‌లోని ప్రఖ్యాత శంకర్ ఐ హాస్పిటల్‌కు ప్రత్యేక వాహనాల్లో తరలించారు. ఆపరేషన్ల ఖర్చులతో సహా పూర్తి వైద్య ఖర్చులను జయన్న ఫౌండేషనే భరిస్తుందని ఫౌండేషన్ చైర్మన్ గుడిపాటి సరిత జైపాల్ రెడ్డి హామీ ఇచ్చారు. ఈ శిబిరం సరిత జైపాల్ రెడ్డి ప్రత్యేక పర్యవేక్షణలో నిర్వహించారు.జయన్న ఫౌండేషన్ గ్రామీణ ప్రాంత ప్రజల ఆరోగ్య సంరక్షణకు అందిస్తున్న ఈ సేవలను గ్రామస్తులు ఎంతగానో అభినందించారు. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాల ద్వారా పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని చెల్పూర్ గ్రామ మాజీ సర్పంచ్ పొలంపల్లి శ్రీనివాస్ రెడ్డితో పాటు పలు గ్రామాల ప్రజలు మరియు గ్రామ పెద్దలు పేర్కొన్నారు. డాక్టర్ల బృందానికి, జయన్న ఫౌండేషన్ చైర్మన్ సరిత జైపాల్ రెడ్డికి వారు కృతజ్ఞతలు తెలిపారు. భవిష్యత్తులో కూడా ఇటువంటి మరిన్ని సేవా కార్యక్రమాలు నిర్వహించాలని గ్రామస్తులు కోరారు.



# నది మిగులు జలాల పేరుతో తెలంగాణ నికర జలాల దోపిడీ

**• టీజేఎస్ రాష్ట్ర అధ్యక్షుడు ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం**

**హుజురాబాద్/కేశపట్నం,జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** గోదావరి వరద, మిగులు జలాల పేరుతో తెలంగాణకు రావాల్సిన నికర జలాలను ఆంధ్రప్రదేశ్ బనకచెర్ల ప్రాజెక్టు ద్వారా కొల్లగొట్టేందుకు ప్రయత్నిస్తోందని తెలంగాణ జన సమితి (టీజేఎస్) రాష్ట్ర అధ్యక్షుడు ప్రొఫెసర్ కోదండరాం ఆరోపించారు. కేసీఆర్ స్వార్థ రాజకీయాల వల్లే తెలంగాణకు ఈ దుస్థితి దాపురించిందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కరీంనగర్ జిల్లా శంకరపట్నం మండలం మొలంగూరులో జరిగిన టీజేఎస్ జిల్లా ప్లీనరీలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు.కోదండరాం మాట్లాడుతూ, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్‌లో తెలంగాణకు రావాల్సిన నీటిని ఆంధ్ర నాయకత్వం అడ్డగోలు ప్రాజెక్టుల ద్వారా దోచుకుందని, ఇప్పుడు అదే తంతు మళ్ళీ మొదలైందని అన్నారు. గోదావరి నది తెలంగాణలో 79% ప్రవహిస్తుంటే, ఆంధ్రలో కేవలం 21% మాత్రమే ప్రవహిస్తుందని ఆయన గుర్తు చేశారు. ఈ లెక్కన తెలంగాణకు 1179 టీఎంసీల నీటిని వాడుకునే అవకాశం ఉన్నప్పటికీ, ఉమ్మడి రాష్ట్రంలో జరిగిన ద్రోహం, ప్రస్తుత తెలంగాణ నాయకత్వం వైఫల్యం కారణంగా కేవలం 400 నుండి 500 టీఎంసీలు మాత్రమే వాడుకుంటున్నామని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. అదే ఆంధ్రప్రదేశ్ 310 టీఎంసీలు మాత్రమే వాడుకోవాల్సి ఉండగా, ఇప్పటికే 684 టీఎంసీల నీటిని వాడుకుంటూ, ఇప్పుడు మిగులు జలాల పేరుతో కొత్త నాటకానికి తెర లేపిందని విమర్శించారు.



నిజంగా మిగులు జలాలను వాడుకోవాలనుకుంటే ధవళేశ్వరం కాటన్ బ్యారేజ్ కింద నుంచి పోయే నీటిని వాడుకోవాలి తప్ప, పోలవరం నుంచి వాడుకునే నీళ్లు మిగులు జలాలు కావని ఆయన స్పష్టం చేశారు.కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం తెలంగాణ పట్ల సవతి తల్లి ప్రేమను ప్రదర్శిస్తోందని కోదండరాం మండిపడ్డారు. కృష్ణా, గోదావరి జలాల్లో తెలంగాణ వాటాను తేల్చకుండా, ఇక్కడి ప్రాజెక్టులను పూర్తి చేయకుండా, పెండింగ్ ప్రాజెక్టులకు అనుమతి ఇవ్వకుండానే గెజిట్‌ను తీసుకువచ్చి జలాలపై తన ఆధిపత్యాన్ని ప్రదర్శిస్తోందని దుయ్యబట్టారు. ఆంధ్రప్రదేశ్ నిర్మించ తలపెట్టిన బనకచెర్ల ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం ప్రశ్నించకపోవడం, నిలిపివేయకపోవడం కేంద్రం వైఖరిని స్పష్టం చేస్తుందని, తెలంగాణ రాష్ట్ర బీజేపీ నాయకత్వం ఏం చేస్తోందని ఆయన నిలదీశారు.టీఆర్ఎస్ (ప్రస్తుతం బీఆర్ఎస్) నాయకులు ఇప్పుడు బనకచెర్ల గురించి మాట్లాడటం విడ్డూరంగా ఉందని, వారి ఘనకార్యం వల్లే ఈ పరిస్థితి దాపురించిందని కోదండరాం అన్నారు. తెలంగాణ వ్యతిరేకి అయిన వైఎస్ జగన్‌కు తెలంగాణ ప్రగతి భవన్‌లో ఎర్ర తివాచీలు పరిచి, నదుల సంధానం పేరుతో కొత్త నాటకానికి తెరలేపి, తమ రాజకీయ స్వార్థం కోసం తెలంగాణ ప్రజలను నట్టేట ముంచారని ఆయన తీవ్ర ఆరోపణలు చేశారు. నాటి జగన్, కేసీఆర్ ల నదుల అనుసంధానం ఒప్పందాల్లో రహస్య వడంబడికగా బనకచెర్ల ప్రాజెక్టు ఉందనే వాస్తవం ఇప్పుడు అర్థమవుతోందని, ఇప్పుడు బీఆర్ఎస్ నాయకులు అఖిలపక్షాన్ని ఢిల్లీకి తీసుకుపోవాలని గగ్గోలు పెడుతున్నారని, కేంద్ర ప్రభుత్వం జలాలపై గెజిట్‌ను తీసుకువచ్చినప్పుడు ఎందుకు మౌనంగా ఉన్నారని ఆయన ప్రశ్నించారు. ఇప్పటికైనా టీఆర్ఎస్, బీజేపీ నాయకులు తమ తప్పిదాలను ఒప్పుకొని ప్రజల ముందు క్షమాపణ చెప్పాలని కోదండరాం డిమాండ్ చేశారు.ఈ ప్లీనరీలో టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధర్మాజున్ మాట్లాడుతూ, కేసీఆర్ రీ–డిజైనింగ్ పేరుతో కాంట్రాక్ట్ కమిషన్లకు కక్కుర్తి పడి చేసిన ప్రయత్నాల వల్లే కాళేశ్వరం ఈరోజు నిరుపయోగంగా మారిందని అన్నారు. టీజేఎస్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ముక్కెర రాజు మాట్లాడుతూ, తెలంగాణ ప్రయోజనాలను కాపాడేందుకు అన్ని శక్తులతో కలిసి టీజేఎస్ పోరాడుతుందని తెలిపారు. ఓటు, నోటు, కాంట్రాక్టు, కమిషన్ రాజకీయాలు కాకుండా ప్రజా రాజకీయాల లక్ష్యంగా టీజేఎస్ పని చేస్తుందని ఆయన పునరుద్ఘాటించారు.టీజేఎస్ జిల్లా కన్వీనర్ గణేష్ అధ్యక్షతన జరిగిన ఈ ప్లీనరీలో తెలంగాణ మహిళా జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అరికల్ స్రవంతి, యువజన సమితి జిల్లా అధ్యక్షులు సతీష్ యాదవ్, పల్లెర్ల శ్రీనివాస్, భాను కిరణ్, గోపగోని సాయిరాం బల్ల, వీరు, గోపగోని అరుణ్, రాజేష్, సూర్య తదితరులు పాల్గొన్నారు.

# స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలి

**• జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గా ప్రసాద్ • ప్రభుత్వ పథకాలు ప్రజల్లోకి తీసుకెళ్లాలి • రాష్ట్ర గిడ్డంగుల సంస్థ చైర్మన్ రాయల నాగేశ్వర్ రావు**

**ఖమ్మం, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి):** స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ సత్తా చాటాలని జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల ప్రచారానికి ఆయన సోమవారం శంఖారావం పూరించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ... స్థానిక సంస్థల ఎన్నికలు నిర్వహించాలని ప్రభుత్వం సమయమత్తం అవుతుందని ఎన్నికలు ఎప్పుడూ నిర్వహించిన పార్టీ శ్రేణులు సిద్ధంగా ఉండాలని సూచించారు.గత ప్రభుత్వం పది ఏండ్లు అధికారంలో ఉండి ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్నచందంగా ఉంచి పైగా లాభాల్లో ఉన్న రాష్ట్రాన్ని అప్పుల పాలు చేసిందని అన్నారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో నేడు రాష్ట్రంలో అభివృద్ధి సంక్షేమ పథకాలు పరుగులు పెడుతున్నాయని అన్నారు.పార్టీ నాయకులు, కార్యకర్తలు ఈ విషయాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లాలని సూచించారు. ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు ఖర్గే ఆధ్వర్యంలో హైదరాబాదులో నిర్వహించిన సమావేశంలో పార్టీ బలోపేతం చేసేందుకు అనుచరించాల్సిన వ్యూహం గురించి చర్చించడం జరిగిందని అన్నారు. అందులో భాగంగానే అన్ని మండలాల్లో సన్నాహక సమావేశాలు ఏర్పాటు చేస్తామని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో సంస్థగా నిర్మాణ కోసం సమష్టి కృషి చేద్దాం అని అన్నారు.అంతే కాకుండా గ్రామస్థాయి నుండి అన్ని కమిటీలు ఏర్పాటు చేస్తున్నామని తెలియజేశారు. సన్నాహక సమావేశాల్లో భాగంగా సత్తుపల్లి నుండి మొదలు పెట్టీ పాలేరు వరకూ అన్ని మండలాల్లో పర్యటించడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కార్యకర్తలకు పిలుపునిచ్చారు. అనంతరం రాయల నాగేశ్వర రావు , మాజి శాసనమండలి సభ్యులు పోట్ల నాగేశ్వరరావు, టి పి సి సి ప్రధాన



కార్యదర్శి నూతి సత్యనారాయణ గౌడ్ లు మాట్లాడుతూ..స్థానిక సంస్థల ఎన్నికల గెలుపే లక్ష్యంగా, ప్రతి గ్రామంలో సమావేశం జరిపి అత్యధిక స్థానాలు గెలుపొందుతామని అన్నారు.ప్రజలకు మేము చేసే అభివృద్ధి, సంక్షేమాల గురించి వివరించి ఎన్నికల్లో గెలుపొందుతామన్నారు.10 ఏళ్లలో బిఆర్ఎస్ పార్టీ చేసిన అభివృద్ధి కంటే 18 నెలల కాంగ్రెస్ చేసిన అభివృద్ధి, సంక్షేమమే ఎక్కువ ఉంది అని అన్నారు.మీరు 10 ఏళ్లలో వేసిన రోడ్ల కంటే మేము 18 నెలల్లో వేసిన రోడ్లు ఎక్కువ అని 10 ఏళ్ళు అధికారంలో ఉండి ఒక్కసారి కూడా రాములవారి నీ దర్శించుకొని కాంగ్రెస్, అధికారంలోకి వచ్చిన వెంటనే రాములవారి నీ దర్శించుకొని ఆలయ అభివృద్ధికి నిధులు కేటాయించిన మేమెక్కడ అని బీర్ఎస్ ను నిలదీశారు.మాకు బిఆర్ఎస్ అస్సలు పోటీనే కాదు, జిల్లాలో రాష్ట్రంలో ప్రజలు బిఆర్ఎస్ మర్చిపోయారని అన్నారు.9 రోజుల్లో 9 వేల కోట్లు ప్రజలకు రైతు భరోసా వేసిన ఘనత కాంగ్రెస్ పార్టీది అని గుర్తు చేశారు. అనంతరం సత్తుపల్లిలో ఏర్పాటు చేయనున్న సన్నాహక సమావేశానికి బయలుదేరిన జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు దుర్గాప్రసాద్ కు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య హారతి ఇచ్చి తిలకం దిద్ది సాగనంపారు. అనంతరం జిల్లా కాంగ్రెస్ మాజీ అధ్యక్షులు భానోత్ సోమ్లా నాయక్ జెండా ఊపి ర్యాలీ ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా అనుబంధ సంఘ అద్యక్షులు కొత్తా సీతారాములు, దొబ్బల సౌజన్య, వేజెండ్ల సాయి కుమార్, సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, మొక్కా శేఖర్ గౌడ్, బొడ్డు బొందయ్య, సయ్యద్ గౌస్, జిల్లా ఆర్ టి ఏ మెంబర్ గజ్జెల్లి వెంకన్న,గజ్జి సూర్యనారాయణ, కొంటెముక్కల నాగేశ్వరరావు, వడ్డే నారాయణరావు, స్వర్ణ నరేంద్ర ,బోజెడ్ల సతీష్ ,ఊరుకొండ చంద్రిక,నీలవేణి, సుగుణ, సుకన్య, బలుసు లక్ష్మీ, సుగుణ తదితర నాయకులు పాల్గొన్నారు.





## మహిళలు ఆర్థికాభివృద్ధి సాధనకు ప్రభుత్వం కల్పిస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలి

**• జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ**

**భూపాలపల్లి, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** సోమవారం శుభాష్ నగర్ సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య, జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించిన మహిళా శక్తి సంబరాలు కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకుమహిళా శక్తి సంబరాలు కార్యక్రమాలు వారం రోజులు పాటు జరపాలని నిర్ణయించారని తెలిపారు.మహిళా శక్తి సంబరాలు మహిళల నైపుణ్యాలను ప్రదర్శించే అద్భుత వేదిక అని పేర్కొన్నారు.ఈ కార్యక్రమం నిర్వహణతో మహిళా సాధికారతకు దోహదపడుతుందని తెలిపారు. జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో నిర్వహించబడిన ఈ కార్యక్రమంలో మహిళా స్వయం సహాయక మహిళలకు వ్యాపారాలు నిర్వహణ, ఆర్థికాభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. అందులో సెర్ప్ ఆధ్వర్యంలో ఇప్పటి వరకు మహిళలు సాధించిన ప్రగతి మరియు మహిళా శక్తి కార్యక్రమంలో ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి వివిధ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. ఫిష్ ఔట్ లెట్, మహిళా శక్తి, బస్సులు, సౌర శక్తి ప్లాట్లు ద్వారా విద్యుత్ సరఫరా, పెట్రోల్ బంకులు, వ్యవసాయ పనిముట్లు, పాఠశాలల విద్యార్థులకు యూనిఫామ్స్ తయారు, అమ్మ ఆదర్శ పాఠశాలల మరమ్మతులు మొదలగు కార్యక్రమాలను మహిళల ద్వారా అమలు చేస్తున్నామని తెలిపారు. మహిళల సాధికారత అన్ని సమావేశాలలో అవగాహన కార్యక్రమాలు నిర్వహించి మహిళలను చైతన్యం చేయాలన్నదే ప్రభుత్వ ఉద్దేశ్యం అని తెలిపారు.ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాల కృష్ణ, జిల్లా సమాఖ్య అధ్యక్షురాలు ముదురుకోళ్ల సరిత తదితరులు పాల్గొన్నారు.

## గణేష్ గడ్డ దేవాలయం అభివృద్ధికి కృషి

**• త్వరలో వంటశాల, షాపింగ్ కాంప్లెక్స్, కళ్యాణ మండపం నిర్మాణ పనులు ప్రారంభం • పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి..**



**సంగారెడ్డి జిల్లా ప్రతినిధి జూలై 07 (పిసిడబ్ల్యూ న్యూస్) :** పటాన్చెరు మండల పరిధిలోని రుద్రారం గ్రామ పరిధిలో గల గణేష్ గడ్డ శ్రీ సిద్ధి వినాయక దేవాలయాన్ని అభివృద్ధి పథంలో ముందుకు తీసుకొని వెళుతున్నామని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి తెలిపారు. సోమవారం ఉదయం గణేష్ గడ్డ దేవాలయాన్ని దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే జిఎంఆర్ గ్రామ ప్రముఖులు, ఆలయ ధర్మకర్తలు, మాజీ ప్రజా ప్రతినిధులు, అధికారులతో కలిసి గుడి అభివృద్ధి పై సమీక్షా సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గుడికి నాలుగు వైపుల నిర్మిస్తున్న రాజగోపురం నిర్మాణ పనులు తుది దశకు చేరుకున్నాయని తెలిపారు. పెరుగుతున్న భక్తుల సంఖ్యకు అనుగుణంగా మౌలిక వసతులు కల్పించాలని నిర్ణయించారు. ప్రధానంగా నిత్య అన్నదానం కోసం ఇబ్బందులు తలెత్తకుండా ఆధునిక కిచెన్ తోపాటు వివాహాది శుభకార్యాల కోసం కళ్యాణమండపం, శాలహారం, గుడి ఆదాయం కోసం దుకాణాల సముదాయం నిర్మించాలని నిర్ణయించినట్లు తెలిపారు. భవిష్యత్తు అవసరాలకు అనుగుణంగా గుడిని అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు.గ్రామ మాజీ సర్పంచ్ సుధీర్ రెడ్డి, పిఎసిఎస్ అధ్యక్షులు పాండు, మాజీ ఎంపీటీసీ రాజు, ఆలయ కార్యనిర్వహణ అధికారి లావణ్య, శ్రీనివాస్, నాగరాజులు పాల్గొన్నారు.



# ఆడబిడ్డల భద్రత, పేదల హక్కుల కోసం జైలు కెళ్లేందుకైనా సిద్ధం: ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి

**హుజురాబాద్,జులై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** ఆడబిడ్డల భద్రత, పేదల హక్కుల పరిరక్షణ కోసం ఎంతటి పోరాటానికైనా సిద్ధమని హుజురాబాద్ ఎమ్మెల్యే పాడి కౌశిక్ రెడ్డి స్పష్టం చేశారు. హుజురాబాద్‌లోని తన క్యాంపు కార్యాలయంలో కమలాపూర్ మండలానికి చెందిన సుమారు 100 మంది లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులను పంపిణీ చేసిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

**కేసీఆర్ పథకాలు దేశానికే ఆదర్శం** పాడి కౌశిక్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశంలో ఆడబిడ్డల భద్రత గురించి ఆలోచించిన ఏకైక ముఖ్యమంత్రి కేసీఆర్ గారేనని కొనియాడారు. కేసీఆర్ కిట్, కళ్యాణ లక్ష్మి వంటి పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. కళ్యాణ లక్ష్మి పథకాన్ని రూ. 50,000 నుండి రూ. 1,00,116 వరకు పెంచి, ఆడబిడ్డలకు మేనమామలా అండగా నిలిచారని గుర్తు చేశారు.



**ప్రభుత్వంపై హైకోర్టు మొట్టికాయలు** చెక్కుల పంపిణీకి ప్రభుత్వం చట్టవిరుద్ధంగా అడ్డుకోవడం వల్లనే హైకోర్టుకు వెళ్లాల్సి వచ్చిందని, హైకోర్టు మొట్టికాయలు వేసిన తర్వాతే చెక్కులు ఇవ్వడం ప్రారంభించిందని కౌశిక్ రెడ్డి ఆరోపించారు. ప్రజలకు మేలు చేసే పథకాలపై కాంగ్రెస్ ప్రభుత్వం కేసులు పెడుతోందని, తనను జైలుకు పంపినా ప్రజల తరపున ప్రశ్నలు సంధిస్తూనే ఉంటానని, పేదల కోసం జైలుకెళ్లేందుకైనా సిద్ధంగా ఉన్నానని ఉద్ఘాటించారు.

**పథకాల కొనసాగింపుపై డిమాండ్** కేసీఆర్ కిట్ నిలిపివేయడం వల్ల ప్రభుత్వ ఆసుపత్రుల్లో డెలివరీలు తగ్గాయని ఆందోళన వ్యక్తం చేశారు. పథకం పేరు మార్చినా సరే, దానిని కొనసాగించాలని డిమాండ్ చేశారు. వైఎస్ఆర్ హయాంలో ప్రారంభమైన ఆరోగ్యశ్రీ పథకాన్ని కేసీఆర్ మార్చకుండా కొనసాగించారని గుర్తు చేశారు.

**రైతులు, మహిళల సమస్యలపై ప్రభుత్వంపై ఒత్తిడి** రైతులకు హామీ ఇచ్చిన రూ. 15,000 ఇవ్వాలని, ప్రస్తుతం ఇస్తున్న రూ. 12,000 సరిపోదని అన్నారు. ఒక్క రైతుకు సగటున లక్ష రూపాయలు బాకీ పడిందని, యూరియా అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం నీటిని త్వరగా విడుదల చేయాలని, బనకచర్ల ప్రాజెక్టు ద్వారా తెలంగాణ నీటిని ఆంధ్రాకు తరలిస్తే ఊరుకోబోమని హెచ్చరించారు. మహిళలకు నెలకు రూ. 2500 ఇస్తామన్న హామీని నెరవేర్చాలని, హుజురాబాద్ నియోజకవర్గంలోని లక్షా 26 వేల మంది మహిళలకు న్యాయం చేసిన తర్వాతే కాంగ్రెస్ పార్టీ ఓట్లు అడగాలని, లేకపోతే మహిళలే బుద్ధి చెబుతారని స్పష్టం చేశారు.

**బీఆర్ఎస్ ప్రజల గుండెల్లో నిలిచిన పార్టీ** "తెలంగాణ బీఆర్ఎస్ పార్టీ కేవలం ఒక పార్టీ కాదు, ప్రజల మనస్సుల్లో నాటుకుపోయిన జాగీరు. ఈ భూమిలో పేదల కోసం పోరాడే నేస్తం – మన బీఆర్ఎస్" అని పాడి కౌశిక్ రెడ్డి పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కమలాపూర్ మార్కెట్ చైర్మన్ ఝూన్సీ రవీందర్ సహా పలువురు సీనియర్ నాయకులు, మాజీ ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఫిర్యాదుకు స్పందించి వర్షపు నీటి నిల్వ సమస్యను పరిష్కరించిన అధికారులు...

**కరీంనగర్ టౌన్, జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మా ఫిర్యాదుకు స్పందించి కరీంనగర్ అర్బన్ ఎమ్మార్వో కార్యాలయంలో వర్షపు నీటి నిల్వ సమస్యను పరిష్కరించినందుకు సంబంధిత అధికారులకు ధన్యవాదాలనీ అన్నెమల్ల సురేష్ అన్నారు, ప్రజల గొంతుక ముఖ్యం. కలిసి, మనం మార్పు తీసుకురాగలమని, వర్షపు నీరు చేరి ఎమ్మార్వో కార్యాలయంలో ఇబ్బందులు ఎదురుకున్న అధికారులు చూసి చూడనట్టు వ్యవహరించారని అన్నారు, మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడం ద్వారా వారు స్పందించి వర్షపు నీరు చేరిన గుంతలో మొరాం మట్టి ద్వారా గుంతను పూడ్చి నీరు చేయకుండా చేశారన్నారు.

## పాఠశాలకు స్మార్ట్ టీవీ, సౌండ్ సిస్టం బహుకరణ

**నరసింహుల పేట జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మండల పరిషత్ ప్రాథమికోన్నత పాఠశాల బోడ్కాతండ పూర్వ విద్యార్థులు బానోతు చంద్రశేఖర్ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని బహుకరించారు. అలాగే బాదావత్ బాలాజీ పాఠశాలకు సౌండ్ సిస్టం ను బహూకరించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మండల విద్యాశాఖ అధికారి బి రామ్మోహన్ రావు మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల అభివృద్ధికి ప్రతిఒక్కరూ కృషి చేయాలని కోరుతూ బోడ్కాతండ పాఠశాలకు స్మార్ట్ టీవీ ని, సౌండ్ సిస్టం ను బహుకరించిన చంద్రశేఖర్ మరియు బాలాజీ లను అభినందించారు. ఈ కార్యక్రమానికి హాజరైనటువంటి పి ఆర్ టి యు టీఎస్ నరసింహులపేట మండల శాఖ అధ్యక్షులు ఎర్ర పూర్ణచందర్ .ప్రధాన కార్యదర్శి శ్రీ కొండా సంజీవ దాతలను అభినందించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు టి మహిపాల్ రెడ్డి ఉపాధ్యాయులు కరుణాకర్ రెడ్డి , వినోద్ కుమార్, అంగన్వాడీ టీచర్ సునిత, తండా పెద్దలు భూక్య భద్రు ,వీరు నాయక్, రాందాస్, సురేష్, బాలు, తిజోరి, కమిలి,సంత్రి మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రత్యేక పూజలు నిర్వహించిన మాజీ మంత్రి

**మహబూబాబాద్ జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మాజీ మంత్రి సత్యవతి రాథోడ్ కాలికి శాస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి తీసుకున్నారు. హైదరాబాదు నుండి మహబూబాబాద్ కి వచ్చిన సందర్భంగా కురవి మండల కేంద్రంలోని భద్రకాళి సమేత శ్రీ వీరభద్ర స్వామి వారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు చేసినారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిఆర్ఎస్ నాయకులు బజ్జూరి పిచ్చిరెడ్డి,మాజీ ఎంపిపి పద్మ రవినాయక్,కురవి దేవాలయ మాజీ చైర్మన్ రాజు నాయక్,బొడ శ్రీను నాయక్,బండ బిక్షం రెడ్డి,అల్లూరి కిషోర్ వర్మ,బాదే నాగయ్య,అర్జున్ చౌహన్,భద్రు,సూరయ్య,గంగాధర్ రెడ్డి,బోజు నాయక్ ,బొమ్మకంటి వెంకట్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## ఆత్మీయుల కుటుంబాలకు మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్ పరామర్శ

**కేశంపేట,జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** రంగారెడ్డి జిల్లా కేశంపేట మండలం అల్వాల గ్రామంలో మద్దూరి హంసమ్మ దశదిన కర్మలో పాల్గొని నివాళులు అర్పించిన బీఆర్ఎస్ సీనియర్ నాయకులు వై. రవీందర్ యాదవ్ గారు. అనంతరం ఇటీవల మరణించిన ఆలూరి యాదమ్మ కుటుంబానికి ఆర్థిక సహాయం చేశారు. వారి వెంట బీఆర్ఎస్ నాయకులు తిర్మల్ రెడ్డి శ్రీనివాస్, సుధాకర్, రాజు తదితరులు ఉన్నారు.

## హత్యా యత్నం కేసులో ముగ్గురు రిమాండ్: ఎస్సై సురేష్

**నర్సింహుల పేట జూలై 7(పిసిడబ్ల్యూ న్యూస్):** మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం బక్క చంద్రు తండా లో ఈ ఉదయం భార్య,భర్తల పై భూ వివాదం నేపద్యంలో గొడ్డలి,కర్రలతో విచక్షణ రహితంగా దాడి చేసిన ఘటనలో ముగ్గురు వ్యక్తులపై హత్యాయత్నం కేసు నమోదు చేసి రిమాండ్ కి తరలించినట్లు స్థానిక ఎస్సై సురేష్ సోమవారం తెలిపారు

# ఎస్సై శ్రీనివాస్ స్ఫూర్తిని కొనసాగిస్తాం..

**- మెమోరియల్ ఎస్ఎస్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో.. మానసిక వికలాంగులు, బధిరుల కేంద్రంలో పండ్లు పంపిణీ..**









**హనుమకొండ, జులై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** నమ్ముకున్న ఆశయం కోసం రాజీలేని పోరాటం చేసి, జీవితాన్ని త్యాగం చేసిన ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ అని, ఆయన ఆశయ సాధన కోసం పాటుపడతామని సామాజికవేత్త, న్యాయవాది గురుమిళ్ళ రాజు అన్నారు. వరంగల్ జిల్లా నల్లబెల్లి మండలం నారక్క పేట గ్రామానికి చెందిన శ్రీరాముల శ్రీనివాస్ ప్రథమ వర్ధంతిని పురస్కరించుకొని, సోమవారం హనుమకొండ 'స్పందన" స్వచ్ఛంద సంస్థలోని మానసిక వికలాంగులు, బధిరులకు మెమోరియల్ ఎస్ఎస్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ వ్యవస్థాపకురాలు రాజీరమ్మ చేతుల మీదుగా పండ్లు పంపిణీ కార్యక్రమం జరిగింది. ముందుగా కుటుంబ సభ్యులు, స్నేహితులు, బంధువులు, స్వచ్ఛంద సంస్థ నిర్వాహకులు ఎస్సై శ్రీరాముల శ్రీనివాస్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సామాజికవేత్త, న్యాయవాది గురుమిళ్ళ రాజు మాట్లాడుతూ.. ఖమ్మం జిల్లా అశ్వరావుపేట పోలీస్ స్టేషన్ లో విధులు నిర్వహిస్తూ.. కుల వేధింపులు భరించలేక మరొకరికి నాలాంటి పరిస్థితి ఎదురు కావద్దని, భావిస్తూ తన జీవితాన్నే చాలించిన వ్యక్తి ఎస్ఐ శ్రీరాముల శ్రీనివాస్ అని, శీనన్న ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు వెళ్దామని, మెమోరియల్ ఎస్ఎస్ ఫౌండేషన్ వెల్ఫేర్ సొసైటీ ద్వారా సేవా కార్యక్రమాలు చేపట్టామని, రాబోయే రోజుల్లో కూడా పెద్ద ఎత్తున సేవా కార్యక్రమాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో స్పందన సంస్థ నిర్వాహకులు సుచరిత రెడ్డి, మెమోరియల్ ఆఫ్ ఎస్ ఎస్ ఫౌండేషన్ సంస్థ అధ్యక్షులు దారా శంకరమ్మ, గాయకులు రచయిత, పులుకుర్తి కొత్త రాజేందర్, కృష్ణవేణి, ఇందిరా, జట్టి సదానందం, జయపాల్, శ్రీరాముల రాములు, తదితరులు పాల్గొన్నారు.

# అడ్డంకులను అదిగమించి నిరసన తెలిపిన మాజీ ఎమ్మెల్యే గండ్ర....

- **చుక్కా రమేష్ ఆత్మహత్యకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని డిమాండ్**
- **ఇందిరమ్మ ఇళ్ళ పంపిణీ పై సమగ్ర విచారణ జరిపించాలి**
- **పత్రికా స్వేచ్ఛను, నిరసన తెలిపే స్వేచ్ఛను హరించే హక్కు మీకెవరిచ్చారు అంటూ ప్రశ్నించారు**
- **మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి**



**భూపాలపల్లి, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** చల్వాయి గ్రామ వాస్తవ్యులు చుక్కా రమేష్ ఆత్మహత్య చేసుకునేలా తనని మానసికంగా ఇబ్బంది పెట్టిన ప్రతి ఒక్కరిని కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేస్తూ నిరసన తెలిపడం జరిగిందన్నారు భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి ములుగు నియోజకవర్గంలో ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళలో జరిగిన అవకతవకలపై సోషల్ మీడియా వేదికగా ప్రశ్నించిన చల్వాయి గ్రామ వసతి యువకుడు చుక్కా రమేష్ ను కాంగ్రెస్ కార్యకర్తలు మరియు పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేయడంతో చుక్కా రమేష్ హత్మహత్య చేసుకుని చనిపోగా, చుక్కా రమేష్ ఆత్మహత్యను ప్రభుత్వ హత్య గా భావించి అందుకు కారకులైన వారిని శిక్షించాలంటు ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద నిరసన కార్యక్రమానికి బిఆర్ఎస్ పార్టీ పిలుపు నివ్వగా నేడు బిఆర్ఎస్ నాయకులను అక్రమ అరెస్ట్ చేస్తున్న పోలీస్ అధికారుల అడ్డంకులను ఆదిగమించి ములుగు జిల్లా కేంద్రంలోని గాంధీ చౌక్ వద్ద భూపాలపల్లి నియోజకవర్గ బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలతో కలిసి నిరసన తెలిపిన భూపాలపల్లి మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి .ఈ నిరసన కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ...ఇచ్చిన హామీలను తుంగలో తొక్కిన కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ రెడ్డి ఇందిరమ్మ ఇళ్ళు ఇస్తామని చెప్పి ఇందిరమ్మ కమిటీ పేరుతో పేద ప్రజలను ఇవ్వాల్సిన ఇందిరమ్మ ఇళ్ళను కాంగ్రెస్ కార్యకర్తలకు ఇవ్వడం పై యువకుడు చుక్కా రమేష్ గారు సోషల్ మీడియా వేదికగా ప్రశ్నిస్తే అతను ఆత్మహత్య చేసుకునేలా కాంగ్రెస్ కార్యకర్తలు,పోలీస్ అధికారులు వేధింపులకు గురి చేస్తే అతను ఆత్మహత్య చేసుకుని మరణించడం జరిగింది.అదే విదంగా ఇటీవల ఇందిరమ్మ ఇళ్ళ పంపిణిలో అవకతవకలపై శ్రీకాంత్ రెడ్డి అనే మీడియా మిత్రుడు ప్రశ్నిస్తే అతని పై దాడి చేయడం జరిగింది. ఈ దాడిని మేము తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు.అదే విదంగా చుక్కా రమేష్ మరణానికి వారి కుటుంబ సభ్యులకు మద్దతుగా బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి పిలుపునిస్తే మా బిఆర్ఎస్ పార్టీ నాయకులను అరెస్ట్ చేసి మా యొక్క హక్కులను హరించే ప్రయత్నం చేస్తున్నారు. పోలీసు అధికారులు కూడా ఏక పక్షముగా వ్యవహరించ వద్దు అని కాంగ్రెస్ పార్టీ ర్యాలీ కార్యక్రమానికి పర్మిషన్ ఇచ్చి, బిఆర్ఎస్ పార్టీ నిరసన కార్యక్రమానికి ఎందుకు ఈ అడ్డంకులంటూ ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో భూపాలపల్లి నియోజకవర్గం ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అపహరించిన సొత్తును రికవరీ చేయాలని పోలీసులకు విజ్ఞప్తి చేసిన బండారి రాజు!

**పరకాల, జూలై 7 (పిసిడబ్ల్యూ న్యూస్):** పరకాల మున్సిపాలిటీ పరిధిలో భూపాలపల్లి రోడ్డు పద్మశాలి వాడ పోచమ్మగుడి దగ్గర డబ్బా దుకాణం కలదు. అయితే ఆదివారం(06.07.2025)రాత్రి అందాజ 11గంటల వరకు మా షాపు నడిపి ఆ తర్వాత షాపు మూసి వేసి ఇంటికి పోయామని, తిరిగి సోమవారం ఉదయం 6 గంటలకు మా షాపు తాళం పగలగొట్టి ఉండడంతో.. మా షాపు పక్కన ఉన్న వారి ఇండ్లకు బెడాలు పెట్టి షాపులో దొంగ తనానికి పాల్పడ్డారన్నారు. మా షాపు పక్కన వాళ్లు మాకు ఫోన్ చేయడంలో మేము వెళ్లి మా షాపులోకి వెళ్లి చూడగా అందులో చిట్టి కట్టేందుకు దాచి పెట్టిన డబ్బులు రూ.5వేలు, సామాగ్రి, కౌంటర్ల డబ్బులు, 4తులాల వెండి పట్టీలు ఎత్తుకుపోయారని, కావున దయామయులైన తమరు ఈ విషయంలో భూపాలపల్లి రోడ్డు మార్గంలో అపరిచితులు తిగిన ఆనవాళ్లను తమ వద్ద ఉన్న సీసీ కెరాల్లో పరిశీలించి సదరు దొంగలను పట్టుకొని మా డబ్బులు, వెండి, సామాగ్రి ఇప్పించి తగు న్యాయం చేయగరలని పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో బాధితుడు బండారి రాజు, తండ్రి: సాంబయ్య, వయస్సు: 45, వృత్తి: కూలీ, కులం: పద్మశాలి, గ్రామం: పరకాల, మం: పరకాల పేర్కొన్నారు.

**రాత్రిపూట గస్తీ పెంచాలి** గతంలో లాగా రాత్రిపూట పోలీస్ పెట్రోలింగ్ ను విస్తృతంగా తిప్పాలని, ఆకతాయి చిల్లర దొంగలను అదుపులో పెట్టి రాత్రిపూట నిఘ పెంచి, చిల్లర దొంగతనాలు జరగకుండా చూడాలని మూడవ వార్డు మాజీ కౌన్సిలర్ పొరండ్ల సంతోష్ ఏసీపి కోరారు.

# ట్రైన్ నుంచి దూకి చనిపోవాలనుకున్నా

## : మృణాల్ ఠాకూర్



'సీతారామం' చిత్రంతో తెలుగు ప్రేక్షకుల హృదయాల్లో చెరగని ముద్ర వేసిన నటి మృణాల్ ఠాకూర్, తన కెరీర్ తొలినాళ్లలో ఎదుర్కొన్న తీవ్రమైన కష్టాల గురించి సంచలన విషయాలు వెల్లడించారు. ఒకప్పుడు అవకాశాలు లేక తీవ్రమైన డిప్రెషన్‌తో బాధపడ్డానని, ఆ సమయంలో ఆత్మహత్య చేసుకోవాలనే ఆలోచనలు కూడా వచ్చాయని ఆమె తాజాగా ఓ ఇంటర్వ్యూలో తెలిపారు. ఈ వ్యాఖ్యలు ప్రస్తుతం సినీ వర్గాల్లో చర్చనీయాంశంగా మారాయి.సినీ రంగంలోకి అడుగుపెట్టిన కొత్తలో అవకాశాల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డానని మృణాల్ గుర్తుచేసుకున్నారు. ఆ ఒత్తిడి తట్టుకోలేక ఒకానొక దశలో లోకల్ ట్రైన్ నుంచి దూకి ప్రాణాలు తీసుకోవాలని కూడా అనుకున్నట్లు ఆమె చెప్పుకొచ్చారు. "అలాంటి తీవ్రమైన ఆలోచన వచ్చినప్పుడు ఒక్కసారిగా నా తల్లిదండ్రుల ముఖాలు గుర్తొచ్చాయి. వారిని తలుచుకుని ఆ నిర్ణయాన్ని విరమించుకున్నాను" అని మృణాల్ భావోద్వేగంగా తెలిపారు.

కెరీర్‌ను టీవీ సీరియల్స్‌తో ప్రారంభించిన మృణాల్ ఠాకూర్, 'కుంకుమ భాగ్య'తో మంచి గుర్తింపు తెచ్చుకున్నారు. ఆ తర్వాత హిందీలో 'సూపర్ 30', 'జెర్సీ' వంటి చిత్రాలతో నటిగా నిరూపించుకున్నారు. అయితే, 'సీతారామం' సినిమా ఆమె కెరీర్‌ను పూర్తిగా మార్చేసింది. ఈ సినిమాతో ఆమె తెలుగులో స్టార్ హీరోయిన్‌గా ఎదిగారు. ప్రస్తుతం ఆమె చేతిలో తెలుగు, హిందీ భాషల్లో కలిపి అరడజనుకు పైగా ప్రాజెక్టులు ఉన్నాయి. తెలుగులో అడివి శేష్ హీరోగా నటిస్తున్న 'డెకాయిట్' చిత్రంలో ఆమె కథానాయికగా నటిస్తున్నారు. ఈ చిత్రం డిసెంబర్‌లో ప్రేక్షకుల ముందుకు రానుంది.ఒకప్పుడు తీవ్రమైన మానసిక వేదన అనుభవించిన మృణాల్, ఇప్పుడు వరుస విజయాలతో స్టార్‌గా రాణించడం ఎంతో మందికి ఆదర్శంగా నిలుస్తోందని ఆమె అభిమానులు అంటున్నారు.

# మళ్లీ బుల్లితెరపై మెరవబోతున్న స్మృతిఇరానీ

కేంద్ర మాజీ మంత్రి, బీజేపీ నాయకురాలు స్మృతి ఇరానీ మళ్లీ కెమెరా ముందుకు రానున్నారు. ఒకప్పుడు దేశవ్యాప్తంగా టీవీ ప్రేక్షకులను ఉర్రూతలూగించిన 'క్యోంకి సాస్ భీ కభీ బహూ థీ' సీరియల్‌లో తన ఐకానిక్ పాత్ర 'తులసి'గా ఆమె పునరాగమనం చేస్తున్నారు. రాజకీయాల్లోకి ప్రవేశించక ముందు స్మృతి ఇరానీకి టీవీ నటిగా అపారమైన కీర్తిప్రతిష్ఠలు తెచ్చిపెట్టిన పాత్ర ఇదే కావడం విశేషం.ఈ సీరియల్‌కు సంబంధించిన ఫస్ట్ లుక్‌ను తాజాగా విడుదల చేశారు. ఇందులో స్మృతి ఇరానీ మెరూన్ రంగు జరీ పట్టు చీరలో, నుదుటన పెద్ద సైజు ఎర్ర బొట్టు, మంగళసూత్రం, బంగారు ఆభరణాలతో అచ్చం పాత తులసి పాత్రను గుర్తుచేసేలా కనిపించారు. 2000 నుంచి 2008 వరకు ప్రసారమైన ఈ సీరియల్, ఏడేళ్ల పాటు అత్యధిక రేటింగ్స్‌తో నెంబర్ వన్ స్థానంలో నిలిచి రికార్డు సృష్టించింది. ఇప్పుడీ సీరియల్ పార్ట్-2 వస్తోంది.గతంలో 'వుయ్ ద వుమెన్' షోలో బరా? దత్, కరణ్ జోహార్‌తో మాట్లాడుతూ స్మృతి ఇరానీ ఆసక్తికర విషయాలు పంచుకున్నారు. వాస్తవానికి 2014లోనే ఈ సీరియల్‌లో నటించడానికి తాను ఒప్పందం చేసుకున్నానని, అయితే అదే సమయంలో పార్లమెంటుకు ఎన్నికై, కేంద్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేయాలని పీఎంవో నుంచి పిలుపు రావడంతో ఆ ఒప్పందాన్ని రద్దు చేసుకోవాల్సి వచ్చిందని తెలిపారు. "టీవీ, సినిమాల్లో నటించడం కన్నా దేశానికి సేవ చేయడం గొప్పది" అని దివంగత నటుడు రిషి కపూర్ తనకు సలహా ఇచ్చారని ఆమె ఆనాటి సంఘటనను గుర్తుచేసుకున్నారు. పదేళ్ల విరామం తర్వాత, ఇప్పుడు మళ్లీ అదే పాత్రతో ప్రేక్షకులను పలకరించేందుకు స్మృతి ఇరానీ సిద్ధమయ్యారు.





# 'కాంతార' ఫ్యాన్స్ గెట్ రెడీ.. ప్రీక్వెల్ రిలీజ్

రిషబ్ శెట్టి ప్రధాన పాత్రలో నటించిన చిత్రం 'కాంతార'. 2022లో వచ్చిన ఈ సినిమా బ్లాక్‌బస్టర్‌గా నిలిచింది. అయితే ఈ సినిమాకు ప్రీక్వెల్ 'కాంతారా ఛాప్టర్ 1' (కాంతారకు పూర్వం జరిగిన కథ) రానుందని చాలా కాలం క్రింద ప్రకటించారు. కానీ, చిత్రానికి సంబంధించి ఇప్పటివరకూ ఎలాంటి అప్‌డేట్ రాలేదు. తాజాగా రిషబ్ శెట్టి పుట్టినరోజు సందర్భంగా కాంతార ఛాప్టర్ 1 సినిమా అప్‌డేట్‌ని ఇచ్చారు. ఈ సినిమాకు సంబంధించిన కొత్త పోస్టర్‌ని విడుదల చేశారు. పోస్టర్‌లో యోధడిగా రిషబ్ మనకి కనిపిస్తున్నారు.

"ఇతిహాసాలు పుట్టిన చోట గర్జనలు ప్రతిధ్వనిస్తాయి. 'కాంతార'తో లక్షలాది మందిని కదిలించిన కళాఖండానికి ఇది ప్రీక్వెల్. ఈ చిత్రం వెనుక ఉన్న శక్తికి పుట్టినరోజు శుభాకాంక్షలు. అక్టోబర్ 2న ఈ చిత్రం ప్రపంచవ్యాప్తంగా విడుదల కానుంది. పురాణానికి నాంది. హృదయాలను కదిలించే కథకు తిరిగి స్వాగతం" అని పోస్టర్‌కి క్యాప్షన్ జత చేసింది. దీంతో ఈ సినిమా విడుదల వాయిదా పడుతుంది అనే వార్తలకు చెక్ పెట్టింది చిత్ర యూనిట్. రిషబ్ స్వయంగా దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాని హొంబలే ఫిల్మ్స్ సంస్థ నిర్మిస్తోంది. కదంబుల కాలంలో జరిగే కథాంశంతో ఈ సినిమాను తెరకెక్కిస్తున్నారు

# సెట్స్ పైకి పూరీ -విజయ్ సేతుపతి చిత్రం

టాలీవుడ్ డైనమిక్ డైరెక్టర్ పూరీ జగన్నాథ్, కోలీవుడ్ స్టార్ హీరో 'మక్కల్ సెల్వన్' విజయ్ సేతుపతి కాంబినేషన్‌లో రాబోతున్న కొత్త సినిమా చిత్రీకరణ సోమవారం హైదరాబాద్‌లో ప్రారంభమైంది.ఎంతోకాలంగా ఎదురుచూస్తున్న ఈ ప్రాజెక్ట్ ఎట్టకేలకు సెట్స్‌పైకి వెళ్లడంతో అభిమానుల్లో ఆసక్తి నెలకొంది. ఈ చిత్రంలో విజయ్ సేతుపతికి జోడీగా సంయుక్త మీనన్ నటిస్తున్నారు.ఈ విషయాన్ని నిర్మాణ సంస్థ పూరి కనెక్ట్స్ అధికారికంగా ప్రకటించింది. సెట్స్‌లో తీసిన కొన్ని ఫోటోలను సోషల్ మీడియాలో పంచుకుంది. "మా అసలైన ప్రయాణం ఈరోజు హైదరాబాద్ సెట్‌లో మొదలైంది. రెగ్యులర్ షూటింగ్ జరగబోతోంది. విజయ్ సేతుపతి, సంయుక్త మీనన్‌లపై కీలక




సన్నివేశాలు చిత్రీకరిస్తున్నాం" అని చిత్రబృందం పేర్కొంది. విడుదల చేసిన ఫోటోలలో సంయుక్త మీనన్ లంగా ఓణీలో సంప్రదాయబద్ధంగా కనిపించి ఆకట్టుకున్నారు. నిర్మాత చార్మీ కౌర్ కూడా సెట్స్‌లో చురుగ్గా పాల్గొంటూ సందడి చేశారు.పూరి జగన్నాథ్, చార్మీ కౌర్ కలిసి పూరి కనెక్ట్స్ బ్యానర్‌పై ఈ చిత్రాన్ని నిర్మిస్తున్నారు. తెలుగు, తమిళంతో పాటు హిందీ, కన్నడ, మలయాళ భాషల్లో పాన్-ఇండియా స్థాయిలో విడుదల చేయనున్నారు. ఈ సినిమాలో స్టార్ నటి టబు విలన్‌గా నటిస్తుండగా, శాండల్‌వుడ్ నటుడు దునియా విజయ్, రాధికా ఆప్టే ముఖ్య పాత్రలు పోషిస్తున్నట్లు తెలుస్తోంది. ఈ చిత్రానికి 'బెగ్గర్' అనే టైటిల్‌ను పరిశీలిస్తున్నట్లు ప్రచారం జరుగుతోంది.

# నన్ను శాశ్వతంగా భరించలేరు



యంగ్ అండ్ టాలెంటెడ్ హీరోయిన్ రెజీనా తెలుగు ప్రేక్షకుల్లో మంచి గుర్తింపు దక్కించుకుంది. చెన్నైకి చెందిన ఈ ముద్దుగుమ్మ తెలుగుతో పాటు తమిళంలోనూ పలు చిత్రాల్లో నటించి ఆడియెన్స్‌లో స్పెషల్ ఇమేజ్‌ను సొంతం చేసుకుంది.. టాలీవుడ్ ద్వితీయ శ్రేణి హీరోలతో నటించి మెప్పించింది. సోషల్ మీడియాలోనూ రెజీనా ఎంతో యాక్టివ్‌గా కనిపిస్తూ ఉంటుంది. ఇటీవల ఇంటర్వ్యూల్లోనూ ఆసక్తికరమైన వ్యాఖ్యలు చేస్తున్నది.కాగా తాజాగా తనకు పెళ్లిపై ఉన్న అభిప్రాయాన్ని పంచుకుంది. తన విషయంలోనూ పెళ్లి సెట్ అవ్వదని చెబుతూ షాకింగ్ కామెంట్స్ చేసింది. "ఎలాంటి మగవారైనా నన్ను శాశ్వతంగా భరించలేరు. నేను లైఫ్ లాంగ్ కమిట్‌మెంట్స్ ఇవ్వాలని ఇప్పుడు అనుకోవడం లేదు. కానీ డేటింగ్ వరకు అయితే ఓకే' అని చెప్పుకొచ్చింది. ప్రస్తుతం ఆమె కామెంట్స్ సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఇక ప్రస్తుతం రెజీనా తమిళంలో రెండు చిత్రాలు మూక్తి అమ్మన్ 2, ఫ్లాష్ బ్యాక్, హిందీలో సెక్షన్ 108 వంటి చిత్రాల్లో నటిస్తూ బిజీగా ఉంది.

# చిరంజీవి సినిమాలో నటిస్తున్నాను..

## కన్ఫామ్ చేసిన వెంకటేష్

సక్సెస్‌ఫుల్ దర్శకుడు అనిల్ రావిపూడితో మెగాస్టార్ చిరంజీవి సినిమా చేస్తున్న విషయం తెలిసిందే. 'మెగా 157' అనే వర్కింగ్ టైటిల్‌తో ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. ఈ సినిమాలో చిరు.. తన అసలు పేరైన శివ శంకర్ వరప్రసాద్‌గా కనిపించనున్నారు. ఈ చిత్రంలో నయనతార హీరోయిన్. అయితే ఈ సినిమాలో విక్టరీ వెంకటేష్ నటిస్తున్నారని వార్తలు వచ్చాయి. అయితే ఆ వార్తను వెంకటేష్ కన్ఫామ్ చేశారు. అమెరికాలో జరుగుతున్న 'నాట్స్ 2025'లో వెంకీ మామ సందడి చేశారు. ఈ సందర్భంగా ఆయన తన సినిమాలకు సంబంధించిన విశేషాలను పంచుకున్నారు.ప్రస్తుతం త్రివిక్రమ్‌తో ఓ సినిమా చేస్తున్నానని చెప్పిన వెంకటేష్.. చిరంజీవి సినిమాలో అతిథి పాత్రలో నటిస్తున్నానని వెల్లడించారు. ఈ చిత్రంలో తన పాత్ర చాలా ఫన్నీగా, నవ్వులు పూయించేలా ఉంటుందని అన్నారు. అలాగే మీనాతో కలిసి దృశ్యం 3 సినిమా చేస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ ఏడాది అనిల్ రావిపూడితో కలిసి 'సంక్రాంతికి వస్తున్నాం' సినిమాతో హిట్ కొట్టామని.. మళ్లీ మేమిద్దరం కలిసి రాబోతున్నట్లు స్పష్టం చేశారు. తన స్నేహితుడితో కలిసి మరో భారీ ప్రాజెక్టులో నటిస్తున్నానని, ఆయన తెలుగులో పెద్ద స్టార్ అని వెంకీ మామ తెలిపారు.

